


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 19-01-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 114 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అభివృద్ధి వికేంద్రీకరణకు చంద్రబాబు అడ్డంకి

**ఆస్తులు పోతాయన్న భయంతోనే ఉద్యమం..**

**బినామీ భూముల కోసం ఆరాటం**

**ఎమ్మెల్యే అంబటి, మంత్రి మోపిదేవి, హోంమంత్రి సుచరిత**



గుంటూరు : అభివృద్ధి వికేంద్రీకరణకు చంద్రబాబు అడ్డుపడుతున్నారని, ఆయన ట్రాప్‌లో రైతులు ఎవరు పడొద్దని ఎమ్మెల్యే అంబటి రాంబాబు ప్రజలకు హితబోద చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలు రాకూడదనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదనను తీసుకువచ్చారని పేర్కొన్నారు. అమరావతిలో భూములు

తరువాయి 2లో..



మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో శనివారం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీరామారావు 24వ వర్థంతిని నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తా దానం చేశారు . కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి

# నూతన మెనూ సిద్ధం

- అన్నిచోట్ల ఒకే రకమైన నాణ్యత, రుచి ఉండాలి
- 21 నుంచి 45వేల పైచిలుకు స్కూళ్లలో అమలు
- మధ్యాహ్న భోజన పథకంపై సీఎం జగన్ సమీక్ష

**పులిహోరా
కిచిడి
వేరుశనగ చక్కీ
గుడ్డు తదితరాలు**



అమరావతి : మధ్యాహ్న భోజన పథకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష ప్రారంభించారు.

సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, విద్యాశాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు హాజర య్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరగైన మధ్యాహ్న భోజనాన్ని అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే.

ఈమేరకు భోజన మెనూలో ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. ఇక సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు సీఎం జగన్ ఈనెల 9న జగనన్న అమ్మ ఒడి పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతీ పేద విద్యార్థి తల్లికి ఏటా రూ.15 వేలు ప్రభుత్వం అందిస్తుంది. అన్నిచోట్ల ఒకే రకమైన నాణ్యత, రుచి ఉండేలా చూడాలి అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### నాలుగంచెలుగా తనిఖీలు: మంత్రి ఆదిమూలపు



రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల పైచిలుకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈనెల 21 నుంచి నూతన మెనూ అమలవుతుందని వెల్లడించారు. అన్నిచోట్ల ఒకే రకమైన నాణ్యత, రుచి ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారని మంత్రి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మధ్యాహ్న భోజన పథకం అమలులో నాలుగు అంచెలుగా తనిఖీలు ఉంటాయని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల కమిటీ, గ్రామ సచివాలయ సిబ్బంది, సెర్ప్ నుంచి తనిఖీలు ఉంటాయని అన్నారు. నాడు-నేడు, జగనన్న మధ్యాహ్న భోజన పథకం, మౌలిక వసతుల కల్పన ప్రతిష్టాత్మకంగా చేపడుతామని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెడతామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. పులిహోరా, కిచిడి, వేరుశనగ చిక్కి, గుడ్డు వంటి పౌష్టికాహారం అందిస్తామని మంత్రి అన్నారు.

## ప్రాణాలైనా ఇస్తాం.. అమరావతిని వదులుకోం

- మేము భూములు చంద్రబాబుకు ఇవ్వలేదు.. ప్రభుత్వానికి ఇచ్చాం
- గవర్నర్‌ను కలిసిన రాజధాని మహిళలు

అమరావతి: గవర్నర్ హరిచందన్‌ను రాజధాని మహిళలు కలిశారు. రాజధాని కోసం మహిళల ఉద్యమ తీరుని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.

శాంతియుతంగా నిరసనలు చేస్తున్నా సీఎం జగన్‌కు కనికరం రావడంలేదని, తమ పొలాలు టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇవ్వలేదని, ప్రభుత్వానికి ఇచ్చామన్నారు. మంత్రులు అవహేళనగా, అపహాస్యంగా మాట్లాడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాణాలైనా ఇస్తామని, అమరావతిని వదులుకోమని రాజధాని మహిళలు హెచ్చరించారు.

### నేడు చుక్కల పండుగ

**ఐదేండ్లలోపు చిన్నారులందరికీ చుక్కల మందు**



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోలియో రహిత రాష్ట్రంగా మార్చేందుకు ఏటా నిర్వహిస్తున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ చుక్కల మందు వేసేందుకు ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం ఆయా జిల్లాలకు వాక్సిన్ డోస్‌లు సరఫరా చేశారు. చుక్కల పంపిణీ కేంద్రాల్లో, అదేవిధంగా అన్ని దవాఖానలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ చుక్కల మందు వేయనున్నారు. ఆదివారం చుక్కలు వేయించుకోని పిల్లలకు 20, 21 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి వేస్తారు.

## రైతులను అడ్డంపెట్టుకుని నాటకాలాడొద్దు

**బాబూ.. సాక్ష్యాలతో సహా మీడియా ముందుంచుతాం!**

**ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మండిపాటు**

అమరావతి: రాజధాని పేరుతో చంద్రబాబు అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని, ఆయనపై సుప్రీం కోర్టు, హైకోర్టు సుమోటో కేసు నమోదు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ధర్మశ్రీ మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని ప్రాంతంలో అనేక మంది అమాయక రైతుల మాగాణి భూములను చంద్రబాబు తన సన్నిహితులకు, కోటరీకి ధారదత్తం చేశారు. రైతుల సొమ్మును నొక్కేశారు. ఇక్కడి రైతుల ఆవేదనను పట్టించుకోలేదు. భూ దందా విధానం హుందాగా వ్యవహరిస్తున్నట్లు బయటకు చెబుతూనే.. మరోపక్క లోకేష్, అప్పటి మంత్రులు యనమల, పత్తిపాటి, ధూళిపాళ్ల నరేంద్ర, పయ్యావుల కేవశ్ ఇలా ఎంతో మందితో రాజధాని ప్రాంతంలో భూములు కొనుగోలు చేయించారు. రాజధాని ప్రాంతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగింది. చంద్రబాబు రాజ్యాంగ ప్రమాణాన్ని తుంగలో తొక్కారు.

**ఆ వసూళ్లకు లెక్కలు లేవు.. ఇప్పుడు మరో జోలె**

40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెబుతూ ప్రజలను మోసం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా, అధికారంలో లేనప్పుడు మరోలాగా మాట్లాడుతున్నారు. రైతులను అడ్డం పెట్టుకొని చేస్తున్న



నాటకాలు, బూటకాలు తేటతెల్లం చేయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబును యూటర్న్ పితామహుడని అందరూ అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ హిట్లర్‌గా ఆయన పేరు సార్థకం చేసుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు విలువైన భూములు

తరువాయి 2లో..




## పొత్తులతో 'స్థానిక' సమావేశాలు

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



అమరావతి: భాజపాతో పొత్తు, త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నియోజక వర్గాల వారీగా క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. రానున్న నెలరోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించాలని పవన్

తరువాయి 2లో..



# 23న జర్నలిస్టుల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

## లక్ష్య, సింహాద్రి టిఎంటి కప్ పేరిట నిర్వహణ




విశాఖపట్నం: జర్నలిస్టుల రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఈ నెల 23న నిర్వహించనున్నట్లు టోర్నీ స్పాన్సర్, వైజాగ్ ప్రొఫైల్స్ అధినేత వి.వి.కృష్ణారావు తెలిపారు. లక్ష్య, సింహాద్రి టిఎంటి కప్ పేరిట ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ సమీపంలోని గ్రీన్‌సిటీలో లక్ష్య బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి హాజరయ్యే క్రీడాకారులకు వసతి, భోజనం, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామ న్నారు. విశాఖ బ్యాడ్మింటన్ అసోసియేషన్, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్, జెఎస్‌ఎపిలు సంయుక్తంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.దుర్గారావు, గౌరవ సలహాదారు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులు మాట్లాడుతూ లక్ష్య బ్యాడ్మింటన్ అకాడమీలో ఆరు గ్రౌండ్స్‌లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు ఈ టోర్నీకి హాజరుకానున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి, అంతర్ మీడియా జర్నలిస్టుల క్రీడా పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించిన ఘనత విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌కే దక్కుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఈ సమావేశంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిని ఉషశ్రీ, సురేష్, మురళితో పాటు విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజ్ పట్నాయక్, టి.నానాజి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు దొండా గిరిబాబు, డేవిడ్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి



చోడవరంః మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహిళ పాము లక్ష్మి (25) శనివారం ఉదయం అనుమానాస్పదంగా మృతి చెందింది. గ్రామానికి చెందిన పాము ఆదినారాయణతో గత 8 ఏళ్ళ క్రితం వివాహమైంది. అయితే ఈ నెల 16న ఇంటి నుంచి అదృశ్యం కావడంతో చోడవరం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్.ఐ, డి.లక్ష్మీనారాయణ కేసు దర్యాప్తు చేస్తుండగా, శనివారం ఉదయం బొడ్డేరు నదిలో లక్ష్మి మృతదేహం కనిపించింది. దీంతో కుటుబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆమె మృత దేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రైవాడ తీర్థానికి పోటెత్తిన జనం

దేవరాపల్లి : మండలంలోని రైవాడ, ఎన్ జి. నగరం,మారేపల్లి గ్రామాలలో తీర్థాలు ఘనంగా జరిగాయి. రైవాడలో శుక్రవారం జరిగిన ఏరకాలమ్మ తీర్థ మహోత్సవానికి కె. కోటపాడు, దేవరాపల్లి నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం సమీపంగా జలాశయం ఉండడంతో ఈ తీర్థానికి ప్రాధాన్యత సంతరించుకుంటుంది. దీనితో రైవాడ జలాశయం పర్యాటకులతో కళకళలాడింది. ఎన్ జి. నగరం గ్రామంలో నారితల్లమ్మ తీర్థం అత్యంత వైభవం సాగింది. ఈ సందర్భంగా గ్రామంలో జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు జరిగాయి. అదే విధంగా మారేపల్లి గ్రామంలో సీతారామ తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మూడు గ్రామాల్లో జరిగిన ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు పాల్గొని ఆయా అమ్మవారిలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో నిర్వహించిన పోటీలను ప్రభుత్వ విప్ బూడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు, మాజీ సర్పంచ్ ఆవు గడ్డ కోటిపల్లి నాయుడు, కాటి పాము పెదనాయుడు, కిల్లానా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సి.హెచ్.సి తనిఖీ చేసిన కాయకల్ప బృందం



చోడవరంః పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప బృందం సభ్యులు శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ, పరిసరాల పరిశుభ్రత, సాధారణ వార్డులు, ఆపరేషన్ థియేటర్లు తదితర వాటిని క్షణ్ణంగా పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేధిక ఇవ్వనున్నారు. బృంద సభ్యులు డాక్టర్ సునీల్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ రజని, ఆసుపత్రి వైద్యాధికారులు మహేష్, డాక్టర్ సత్య స్రవంతి, వైదేహి, హెడ్ నర్స్ సరోజనీ, దేవి, మహాలక్ష్మి, జీలకర్రాజు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 24వ వర్ధంతి



అనంతగిరి : అన్న నందమూరి తారక రామారావు గారి 24వ వర్ధంతి అనంతగిరి మండల కేంద్రంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గం యస్టీసెల్ ఉపాధ్యక్షుడు జన్ని అప్పారావు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యుడు యన్టీఆర్ అని ఆంధ్రుల ఆత్మగౌరవమే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు రాజకీయ నాయకులుగా దారి చూపారని ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సుల్లో చిరిస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆధ్యక్ష, కార్యదర్శి బుజ్జిబాబు, ఆనంద్ రావు, మాజీ జడ్పి వైస్ ఛైర్మన్, కె.అప్పారావు మాట్లాడుతూ ఎన్టీ. రామారావు నిరుపేద కుటుంబాలకు ఆశజ్యోతని ఇలాంటి మహనీయుని ఈ కార్యక్రమంలో గుర్తుచేసుకోవడం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. టీడీపీ నాయకులు, జోగులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.ఎన్‌టిఆర్ కు ఘన నివాళులు



గాజువాక: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నటరత్న నందమూరితారక రామారావు 24వ వర్ధంతి వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ వేడుకలలో తెదేపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్‌టిఆర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి 9నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల మదిలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. యన్‌టిఆర్ చేసిన సేవలను తెలుగువారు ఎప్పటికి మర్చిపోలేరని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు,ఎన్‌టి ఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

*అగనంపూడిలో.......*

నియోజకవర్గంలోని అగనంపూడిలో ప్రధాన రహదారి వద్ద నున్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యంలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని ముందుగా ఎన్‌టిఆర్‌కు నివాళులు అర్పించి, అనంతరం మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత డా. నందమూరి తారక రామారావు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టి తెలుగువారి మనసును దోచుకున్న మహోన్న త మైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బలిరెడ్డి సత్యన్నారాయణ, బొండాజగన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అభివృద్ధి వికేంద్రీకరణకు చంద్రబాబు అడ్డంకి

కొన్నవారే ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారని, అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తే బాబుకు వచ్చే నష్టమేంటని ప్రశ్నించారు. చంద్రబాబు కేవలం తన ఆస్తులు పోతాయన్న భయంతోనే ఉద్యమం చేపట్టారని విమర్శించారు. అందుకోసమే బాబు జోలే పట్టుకొని నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. దయచేసి రైతులెవరు ఆయన ట్రాప్‌లో పడొద్దని విజ్ఞప్తి చేశారు. సీఎం జగన్ నాయకత్వంలో నిజమైన రైతులకు ఎప్పటికి అన్యాయం జరగదని, నిజంగానే రైతుకు నష్టం జరిగితే వారి సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని అంబటి వెల్లడించారు.

**బినామీ భూముల కోసం చంద్రబాబు ఆరాటంః మంత్రి మోపిదేవి**

మంత్రి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ.. అమరావతి ప్రాంతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని పేర్కొన్నారు. ప్రాంతీయ అసమానతల వల్లే ఉద్యమాలు వస్తున్నాయని గత నివేదికలు తేల్చాయని స్పష్టం చేశారు. బాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. అమరావతికి ఏదో జరిగిపోతుందంటూ చంద్రబాబు అసమానతలు ఏర్పరిచి కులాల మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొడుతున్నారని మోపిదేవి మండిపడ్డారు. రాజధాని ఎక్కడికి తరలిపోవడం లేదని, అభివృద్ధి వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు.

**హోంమంత్రి మేకతోటి సుచరిత మాట్లాడుతూ..**

రాజధానిపై చంద్రబాబు విష్రప్రచారం చేస్తున్నారు. రాజధాని పేరిట శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను చంద్రబాబు తుంగలో తొక్కారని మండిపడ్డారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనేదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే చంద్రబాబు ఇలా దొంగ ఉద్యమాలకు తెర తీశారని దుయ్యబట్టారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు తమ మద్దతు తెలపాలని తాను కోరుతున్నట్లు స్పష్టం చేశారు.

# రైతులను అడ్డంపెట్టుకుని నాటకాలాడొద్దు

తీసుకొని కోట్లకు పడగలెత్తారు. ఇప్పుడేమో జోలె పట్టి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదంతా కూడా రాజకీయ లబ్ధి కోసమే. రాజధాని ప్రాంతంలోని అమాయక రైతులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఆ రోజు వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానిపై సీబీఐ విచారణను డిమాండ్ చేయగా.. చంద్రబాబు సభలో బెదిరిస్తూ మాట్లాడారు. మా ప్రభుత్వం రాజధానిపై సీబీఐ విచారణ చేయిస్తుంది. ఇప్పటికే సీఐడీ కూడా రంగంలోకి దిగింది.

ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడిన చంద్రబాబుపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ సుమోటాగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన చంద్రబాబు రాజకీయాల్లో ఉండటానికి అనర్హుడు. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. సీఎంగా ఉంటూ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు 14 ఎకరాలు ధారదత్తం చేశారు. 2014 జూన్ 1 నుంచి డిసెంబర్ 30 వరకు చంద్రబాబు ఎల్లో గ్యాంగ్ అమరావతి పేరుతో భూదందాకు పాల్పడింది. ఈ రోజు జోలె పట్టి చందాలు వసూలు చేస్తున్నారు. పక్షపాతం వచ్చినట్లు మాట్లాడితే మీకు శిక్ష పడక తప్పదు. మీ అవినీతిని ప్రజల ముందు ఉంచబోతున్నాం. నల్లధనాన్ని కప్పి పుచ్చుకునేందుకు భూములు తక్కువ రేట్లకు కొన్నట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అందరిపై కేసులు పెట్టాల్సిన అవసరం ఉంది. బినామీదారుల వివరాలు కూడా మీడియా ముందు పెడతాం. చంద్రబాబు హయాంలో షేర్ మార్కెట్లో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడితే రెండేళ్లు జైలు శిక్ష వేయాలన్నారు. ఆ రోజు రాజధాని పేరుతో కోట్లాది రూపాయాలు నొక్కేశారు. మిమ్మల్ని ఎన్నేళ్లు జైల్లో పెట్టాలో చెప్పాలి. సీఎం వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత భూదందాకు పాల్పడినట్లు రుజువు చేస్తే ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధం.

***ఈలోగా ఇటు వాళ్లను అటు పంపిస్తాడు!***

రాజధాని ప్రాంతం రైతులు చంద్రబాబు హయాంలో బాగుపడింది లేదు. చంద్రబాబు మిమ్మల్ని అడ్డుపెట్టుకొని వ్యాపారం చేశారు. అన్ని ప్రాంతాలు వైఎస్సార్‌సీపీకి సమానమే. కృష్ణా, గుంటూరు జిల్లాలను కూడా ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. జీఎన్ రావు, బోస్టర్ కమిటీ, శివరామకృష్ణన్ కమిటీ, హైపవర్ కమిటీల నివేదికల ఆధారంగా రాజధాని విషయంలో ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని ప్రజలు స్వాగతించాలి. రాజధాని రైతులు మోసం చేసిన చంద్రబాబుపై పోరాటం చేయాలి. రైతులకు రాష్ట్ర ్రభుత్వం అండగా ఉంటుంది. గతంలో ఇచ్చిన దానికంటే మెరుగైన ప్యాకేజీ ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇప్పటికే హైపవర్ కమిటీ రాజధాని రైతుల మనోభావాలను సీఎం వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్లింది. అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధి జరగాలని, ఇక్కడ మూడు ప్రాంతాల్లో రాజధాని నిర్మాణాలు ఉండాలని, ఏ ప్రాంతం వివక్షకు గురికాకూడదని, గత ప్రభుత్వం మాదిరిగా అమాయకప్రజలను అడ్డుపెట్టుకొని మేం నాయకులుగా చలామణి అవ్వాలన్న ఆలోచన ఎప్పుడు కూడా మాకు ఉండదు. ఎందుకంటే వైయస్ జగన్ రైతు పక్షపాతి. రైతులకు మేలు చేయాలనే మంచి సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబు చేసిన భూదందాల విషయంలో హైకోర్టు, సుప్రీం కోర్టు, కేంద్రం సుమోటోగా స్వీకరించాలి. చంద్రబాబు ఇకనైనా నాటకాలు ఆపేసి, ప్రజలకు క్షమాపణ చెప్పాలి. చంద్రబాబు ఇప్పటికైనా మారాలి. రాజధాని ప్రాంతంలో జరిగిన అన్ని అంశాలను రేపు ఆధారాలతో సహా మీడియా ముందు ఉంచుతుంది. ఇప్పటికే సీఐడీ విచారణ పూర్తి చేసింది. ఇదే వివరాలను కోర్టు ముందు కూడా ఉంచుతాం.

# పొత్తులతో 'స్థానిక' సమావేశాలు

సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కష్టపడేవారి జాబితాలు తయారు చేయాలని .. ఈ నెల చివరి వారం నుంచి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలన్నారు.

భాజపాతో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై కార్యకర్తల సమావేశాల్లో చర్చించనున్నారు. గత కొన్నేళ్లుగా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి జాతీయ, ప్రాంతీయ ప్రాధాన్యత ఉన్న అంశాలు, పార్టీ ఆలోచనా విధానం, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసిన యువ అభ్యర్థుల సమావేశాలను కూడా ఏర్పాటు చేయాలని పవన్ ఆదేశించారు. పార్టీలో ఉంటూ సామాజిక సేవ చేయాలన్న ఆలోచనతో ఉన్నవారితో సేవాదళ్‌ను రూపొందించాలని ఆయన సూచించారు.

# సిఐటియు ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలి




అచ్యుతాపురం : సిఐటియు ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రమైన అచ్యుతాపురంలో శనివారం సిఐటియు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము , మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు .

# పురపాలక సంఘ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సర్వే

పెద్దాపురం : ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు పెద్దాపురం పురపాలక సంఘం సార్వత్రిక ఎన్నికల నిమిత్తం పెద్దాపురం పుర పాలక సంఘంలో అన్ని వార్డుల యందు బి.సి., ఎస్.సి. ఎస్.టి. రిజర్వేషన్ల నిమిత్తం మరియు సీ ఓటర్లను గుర్తించవలసి ఉన్నం దున సర్వే చేయుచున్నాము. కావున సదరు సర్వే నిమిత్తమై పెద్దా పురం పురపాలక సంఘం నుండి ఎన్యుమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు తమ వద్దకు వచ్చి సర్వే చేయుదురు. ప్రజలు ఈ విషయమై ఎన్యుమరేట్లకు, సూపర్‌వైజర్లకు పూర్తి సహకారం అందించి సహకరించవలసినదిగా కోరడమైనది.

# ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్

**- మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి**



సబ్బవరం : ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శనివారం మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు, మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు మరియు టిడిపి నేతలు ఒకరి తర్వాత ఒకరు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ఖండాం తరాలకు వ్యాపింప జేసిన మహానేత నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసానికి, ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ మారుపేరు అన్నారు. రాజకీయ పార్టీని తొమ్మిది నెలల్లో అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు

అణగారిన వర్గాలు ,వెనుకబడిన వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, ముఖ్య మంత్రి ఆయన పాలనలో ఎందరికో మార్గ దర్శకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి దేముడుబాబు, కొటాన అప్పారావు, గండి ముత్యాలనాయుడు, భరణి కాన సాయినాథ రావు (బాబురావు) గండి రవికుమార్, గవర అప్పారావు బొండా సత్యారావు, కరణం రామ నాయుడు, ముల్లు. ముత్యాలు, రొంగలి దేముడు బాబు, కొల్లి అప్పలనాయుడు, ఆదిరెడ్డి పోతుబాబు అక్కిరెడ్డి దుర్గినాయుడు,ఏమ్ అక్కుబాబు మరియు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సనపల వెంకటరావు మృతి
# మాధవదార కు తీరని లోటు



మర్రి పాలెం : విశాపట్నంలోని మాధవ దార గ్రామానికి చెందిన సనపాల వెంకటరావు గారూ గ్రామం లో మొట్ట మొదటగా ఆంధ్ర యూనివర్సిలో మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ ఆంధ్రా యూనివర్సిటీ లో చదివి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము సహారకర చట్టము లో ఉన్న సంగము డైరీలో ఇంజనీర్ గా ఉద్యోగము పొంది మాధవ దార గొప్ప తానన్ని రాష్టానికి చాటారు, తరువాత విశాఖ జిల్లాలో ఉన్న విశాఖ డెయిరీ కి బదిలీ అయి , అనేక ముఖ్యమైన పదవులు చేపట్టి డైరీ అభివృద్ధికి కృషిచేసి, జనరల్ మేనేజర్ గా పదవీ విరమణ చేశారు, మాధవ దార గ్రామ అభివృధి కి ఎంతగానో కృషి చేశారు, గ్రామం లో అనేక మంది యువకులకు దారి చూపారు, మచ్చ లేని మహారాజుగా జీవితము గడిపారు, కోట్ల రూపాయల ఆస్తి ఉన్న ఎప్పుడు అతి సాధారణమైన వ్యక్తిగా కనిపించడం ఈతని గొప్పతనము, 14/01/2020 న మాధవ దార లో తన స్వగృహం లో అకాల మరణము చేశారు, డైరీ ఎంప్లాయిస్, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు, 25/01/2020 శనివారం 11 వా తోజున మాధవ దార లో ఉన్న మాధవ స్వామి కళ్యాణ మంటపం లో ఈతని పెద్ద కర్మా జరిపెంచుటకు కుటుంబ సభ్యులకు ఏర్పాట్లు చేస్తున్నారు అని ఈతని అభిమానులు, శిష్యులు , ఎండ మాధవ స్వామి, తెలియజేశారు.

# ఘనంగా పట్టాలమ్మవారి తీర్థమహోత్సవం



చోడవరంః మండలంలోని జుత్తాడ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత పట్టాలమ్మవారి తీర్థమహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. తీర్దం సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమలు, దూప,దీప, నైవేధ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించి, విజేతలకు వరుసగా 5వేలు,3వేలు, 2వేల రూపాయల నగదు బహుమతులను అందచేశారు. సాయంత్రం తీర్ధ మహోత్సవంలో తోటపెద్ది సేవతో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

గజపతినగరంలో నేడు
ముత్యమాంబ అమ్మవారి తీర్ధ మహోత్సవం

మండలంలోని గజపతినగరం గ్రామంలో నేడు ముత్యమాంబ అమ్మవారి తీర్ధ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్స సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు సాయంత్రం తీర్థ మహోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## రహదారి భద్రతా వారోత్సవాలు ప్రారంభం



నర్సీపట్నం : ఈ నెల 21 వరకు రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంజీవరావు తెలిపారు. శనివారం దీనికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్స రంలో రాష్ట్రంలో 24,475 ప్రమాదాలు జరిగాయన్నారు. వాటిలో 25,625 మంది గాయాలు పాలయ్యారని, 7,558 మంది మృత్యువాత పడ్డారన్నారు. ప్రతీ అరగంటకు 17 మంది మరణిస్తున్నారన్నారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో 30 శాతం ద్విచక్ర వాహనదారులేనన్నారు. కావున ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియామకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ కె.అప్పన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టిఆర్ 24వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



# గీతంలో ప్రవేశం పొందేవారికి ప్రతిభ స్కాలర్షిప్లు

సాగర్నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం పొందేవారికి ఏడాది నుంచి ప్రతిభ ఆధారంగా స్కాలర్షిప్లను అందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు.ఇంజనీరింగ్లో 21 బి.టెక్ కోర్సులకు, 13ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, రెండేళ్ల ఎమ్.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2020 ప్రవేశ పరీక్షను దేశంలోని 50 పట్టణాలలో ఆన్లైన్ విధానంలో ఏప్రియల్ 11వ తేది నుంచి 21వ తేది వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బిటెక్ కోర్సులలో ఈ ఏడాది నుంచి మిషన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సబ్జెక్టులను బోధించనున్నామని ఆయన వెల్లడించారు. గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 50 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 51 నుంచి 250 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ, 251 నుంచి 1000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ, 1001 నుంచి 3000 ర్యాంక్ వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ వెల్లడించారు. జేఈఈ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో మొదటి 500 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 501 నుంచి 5000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని, 5001 నుంచి 10000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని, 10001 ర్యాంకు నుంచి 1,00,000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు. ఎపి ఎంసెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలలో మొదటి 250 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 251 నుంచి 1000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75 శాతం రాయితీ ఉంటుందని, 1001 నుంచి 5000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని, 5001 నుంచి 25,000 ర్యాంకు వరకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని వైస్-ఛాన్సలర్ తెలిపారు. గీతం ప్రవేశ పరీక్ష గ్యాట్ -2020 కు ధరఖాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. అలాగే ఆన్లైన్లో www.gitam.edu ద్వారా కూడా ఈ ధరాఖాస్తులను మార్చి 30వ తేది వరకు స్వీకరిస్తామన్నారు.

# బిజెపి, జనసేన పొత్తు శుభపరిణామం

### యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : బిజెపి, జనసేన పార్టీల పొత్తు శుభపరిణామమని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు . శనివారం ఆయన విజయభాను విలేకరితో మాట్లాడుతూ అదిష్టానం నిర్ణయం మేరకు రానున్న ఎన్నికలలో నియోజకవర్గం లో గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు మేరుగు కాసుబాబు తదితరులు ఉన్నారు.

## దేవరాపల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా అర్జునరావు ఎన్నిక

దేవరాపల్లి : తెలుగుదేశం పార్టీ దేవరాపల్లి గ్రామశాఖ అధ్యక్షులుగా గుల్లిపల్లి అర్జునరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి తెలిపారు. స్థానిక విలేకర్లతో ఆమె మాట్లాడారు. త్వరలో మిగిలిన కార్యవర్గ సభ్యుల వివరాలు తెలియజేసా ్తమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్న తనకు గ్రామశాఖ అధ్యక్షుడిని చేశారని,బాధ్యతగా పని చేసి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# వర్సిటీ ఉద్యోగికి డాక్టరేట్

### కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్లో నీలాపు రమేష్ను అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల బోధనేతర ఉద్యోగి నీలాపు రమేష్కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. కంప్యూటర్ సైన్స్, సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు జి.లావణ్య దేవిపర్యవేక్షణలో ' ఏ ఫ్రేమ్వర్క్ ఫర్ క్లాసిఫికేషన్ ఆఫ్ మెడికల్ డేటా విత్ డీప్ లెర్నింగ్ బేస్డ్ క్లాసిఫికేషన్ మోడల్స్' అంశం పై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో రమేష్కు డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. ప్రస్తుతం రమేష్ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా ఎన్.టి.ఆర్ 24వ వర్ధంతి



చోడవరంః కళామతల్లి ముద్దుబిడ్డగా, తెలుగువారి ఖ్యాతిని దేశం నలుమూలల చాటిచెప్పడమేకాకుండా, సినిమా, రాజకీయాలలో సామాజిక చైతన్యానికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆశా జ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్ళు నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్.టి.ఆర్ 24 వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, టీడీపీ నాయకులు ముడుసు గోవింద, మాదిరెడ్డి జోగినాయుడు, త్రిమూర్తులు,బీవర్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.గంధవరంలో ఎన్.టి.ఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు పల్లా అర్జున్, పల్లా అప్పలనాయుడు తదితరుల మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, దేవరపల్లి వెంకట అప్పారావు, చిన్నా,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేల్పుల వీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవం





అనకాపల్లి : ప్రక్యతిగాంచిన వేల్పులవీది గౌరీపరమేశ్వరుల ఉత్సవం శనివారము అంగరంఘవైభవంగా నిర్వహించారు వేకువజామునుండి పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు రద్దీతో అలయము కిక్కరించుకుపోయింది.

భక్తులుకుఎటువంటి అసౌకర్యము కలగకుండా కమిటిసభ్యులు తగుజాగ్రత్తులు తీసుకున్నారు. మంత్రి అవంతి శ్రీనువాసురావు, ఎంపిడాక్టర్ సత్యవతి, ఎమ్మేల్యేగుడివాడ అమర్ నాద్ ,ఎమ్మల్సీ బుద్దనాగజగదీష్, జైఅనకాపల్లిసేనఅద్యక్షులు కొణతాలసీతారాం, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ మంత్రులు కోణతాలరామకృష్ణ,దాడివీరభద్రరావు, వైసిపినాయకులు డాక్టర్ విష్ణమూర్తి,దాడి రత్నకర్ ,మందపాటిజానకిరామరాజ్ ,ఆల్ల నాగేశ్వరావు,డిఎస్ పి శ్రీనువాసురావు, పట్టణ సిఐ బాస్కర్ రావు,పట్టణ ఎస్ ఐ చక్రథర్ తథితర్లు స్వామివారినిదర్శించుకోని ప్రత్యేక పూజలుచేసారు.అనంతరము అతిథిలుకు గౌరీపరమేశ్వరుల చిత్రపటాన్ని,ప్రసాదాన్ని అందజేసారు.

ఈకార్యక్రమంలో కమిటిసభ్యులు తథితర్లు పోల్గోన్నారు.


### జివియంసిలో కారుణ్య, దివ్యాంగుల కోటా క్రింద నూతనంగా నియమింపబడిన 15 మంది అభ్యర్దులకు ఉత్తర్వులు పంపిణీ చేసిన కమిషనర్



విశాఖపట్నం : జివియంసి లో దివ్యాంగుల కోటా క్రింద నియమింప బడిన 10 మంది అభ్యర్దులకు మరియు కారుణ్య నియామకం క్రింద నియమించబడిన 5 మంది అభ్యర్దులకు కమిషనర్ గారి చేతులమీదుగా ఉత్తర్వులను అభ్యర్దులకు పంపిణీ చేసారు. మొత్తం 15 మంది అభ్యర్దులు ఆఫీస్ సబార్డినేట్, పి.హెచ్ మేస్త్రీ, పి.హెచ్ వర్కర్లు, వాచ్మేన్, చైన్మేన్, ఎలక్ట్రికల్ హెల్పర్, టాక్సుకలెక్టర్, మజ్దూరువంటి మొదలగు పోస్టులకు నియామకపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఏ.వి.రమణి, ఎ.ఓ ముత్యాలరావు, సి-సెక్షన్ సిబ్బంది పాల్గోన్నారు.

భీమునిపట్నం : ఎన్టిఆర్ 24వ వర్ధంతి సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఘనంగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమిలి బ్యాంకు కోలనీ, చిన్న బజార్ లో ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేసారు. ఆలాగే పార్టీ కార్యాలయంలో అన్న ఎన్ టి ఆర్ ఫోటోకి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కె. అప్పల నాయిడు, కె. ఎస్.కృష్ణారావులు పాల్గొన్నారు.

## యన్టిఆర్ సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే గణబాబు



సింథియా: రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ నందమూరితారక రామారావు అందించిన సేవలు మరువలేనివని పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. శనివారం పారిశ్రామిక ప్రాంతం రామ

కృష్ణాపురం ప్రధాన రహదారి కూడలిలో ఎన్టీఆర్ విగ్రహా వద్ద పారిశ్రామిక ప్రాంతంలోని తేదేపా శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరితారక రామారావు 24వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ అత్యంత ప్రజాధరణ కల్గిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఒక వైపు సినీరంగంలో రారాజు వెలుగుతూ తెలుగు ప్రజలకు సేవ చేయాలని దృక్పదంతో తెదేపాను స్థాపించి 9నెలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగా అనేక సేవలను అందించిన మహానీయుడని కొనియాడారు. ఢిల్లీ వీధులలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానేత అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకిపోలిరెడ్డి, విశాఖ అర్బన్ జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి ప్రభావతి, దొప్ప సన్యాసిరావు, రాము, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### గతిని మార్చిన సంస్కరణ

ప్రపంచ గతిని శాసించగలిగే అతికొద్ది మంది నాయకుల్లో రష్యా అధినేత పుతిన్ ఒకరు. ఆయన దేశంలో రాజ్యాంగ సంస్కరణలు చేపడుతున్నట్టు ప్రకటించడం సంచలనం సృష్టించింది. పాశ్చాత్య మీడియాలో వచ్చిన కథనాలను పరిశీలిస్తే, కనిపించే ఆసక్తికర అంశం ఒకటే- పుతిన్ కొనసాగుతారా వైదొలుగుతారా అనేదే. అధికారులను ఉద్దేశించి చేసిన కీలక ప్రసంగంలో పుతిన్ ఈ సంస్కరణల గురించి స్థూలంగా కొంత చెప్పినప్పటికీ, వివరాలు ఆయనకు తప్ప మరెవరికీ తెలువవు. 2000 సంవత్సరం నుంచి రష్యాలో పుతిన్ శకం ఆరంభమైందని చెప్పవచ్చు. రాజ్యాంగం ప్రకారం దేశాధ్యక్షుడు రెండు పర్యాయాలకు మించి ఉండకూడదు. కనుక మధ్యలో ప్రధానిగా కొనసాగి మళ్ళా అధ్యక్షపదవి చేపట్టా రు. ఏ పదవిలో ఉన్నా ఆయనే అధికారానికి కేంద్ర బిందువు. ఇప్పుడు పుతిన్ వయసు 76 ఏండ్లు. ఆయన పదవీకాలం 2024 వరకు ఉన్నది. ఇప్పటికీ దేశంలో అత్యంత ప్రజాభిమానం గల నాయకుడు పుతిన్. అయినప్పటికీ మళ్లా ప్రధాని పదవి చేపడుతూ కొనసాగితే అధికార లాలసుడనే అభిప్రాయం కలుగవచ్చు. బలమైన నాయకులెవరూ స్వయంగా పదవీ త్యాగం చేయడం అరుదు. ఆయన తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికే రాజ్యాంగ సంస్కరణలు చేపడుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రష్యా సమాజం మార్పును కోరుతున్నదని పుతిన్ తన ప్రసంగంలో అన్నారు. రాజ్యాంగ సంస్కరణలకు రెఫరెండం ద్వారా ప్రజామోదం పొందుతానని ఆయన వెల్లడించారు. పుతిన్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణ ప్రకారం ఆయన ఏ సంస్కరణలు చేపట్టినా ఆమోదింపజేసుకోవడం కష్టమేమీ కాదు. పుతిన్ తన ప్రసంగంలో చెప్పిన ప్రకారమైతే - ఆయన దేశంలో కార్యనిర్వాహక అధ్యక్షుడికి బదులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశ పెడుతున్నారనే అభిప్రాయం కలుగుతున్నది. భవిష్యత్తులో దేశాధ్యక్ష పదవి రెండు పర్యాయాలకే పరిమితం చేయాలని ఆయన అన్నారు. దేశ ప్రధానిని పార్లమెంటు ఎంపిక చేస్తుందని కూడా ఆయన వెల్లడించారు. దేశాధ్యక్షుడికి సలహాలు ఇవ్వడానికి స్టేట్ కౌన్సిల్ అనేది ఒకటి ఉన్నది. పుతిన్ ఈ కౌన్సిల్‌ను బలోపేతం చేసి దానికి అధ్యక్షుడిగా కొనసాగవచ్చునని కొందరు ఊహిస్తున్నారు. పొరుగు దేశమైన కజఖ్‌స్థాన్‌లో నూర్‌సుల్తాన్ నాజర్‌బయేవ్ దేశాధ్యక్ష పదవి నుంచి వైదొలిగినా అధికారాన్ని మాత్రం తన గుప్పిట్లో పెట్టుకున్నారు. పుతిన్ కూడా ఏదో విధంగా తన పట్టు కాపాడుకుంటారనేది విశ్లేషకులు కొందరు అంటున్నారు. పుతిన్ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటో తెలువదు కానీ, ఆయన గత రెండు దశాబ్దాల కాలంలో రష్యాలో, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పాత్ర మాత్రం అసాధారణమైనది. సోవియెట్ యూనియన్ కుప్పకూలి న తర్వాత ఎల్సిన్ నాయకత్వంలో రష్యా అల్లకల్లోలంగా మారింది. ముక్కలైపోయిన సోవియెట్ పాత రిపబ్లిక్‌లలో అమెరికా సైనిక స్థావరాలు నెలకొల్పింది. ఒకప్పుడు అమెరికాను అదిలిస్తూ, బెదిరి స్తూ దీటుగా నిలిచిన అగ్రరాజ్యం పరిస్థితి దయనీయంగా మారింది. ఈ పరిస్థితుల్లో రష్యా గూఢచార సంస్థ కేజీబీ నేపథ్యం గల పుతిన్ నాయకత్వం స్వీకరించారు. రష్యాలోని దేశాభిమానం గల శక్తులు ఏకమై దేశాన్ని నిలబెట్టిన గొప్ప పరిణామమిది. అందులో పూలదండలో దారం మాదిరిగా కేజీబీ వ్యవహరిస్తే పుతిన్ కేంద్ర బిందువు అయ్యారు. మధ్య ఆసియాలో అమెరికా ప్రాబల్యా న్ని దెబ్బకొట్టడమే కాకుండా, పశ్చిమాసియాలో కూడా మాట నెగ్గించుకునే దశకు రష్యా చేరుకున్నది. ఆర్థికంగా కూడా దేశం స్థిరపడ్డది. దీంతో రష్యా ప్రజలకు పుతిన్‌లో మరో స్టాలిన్ కనిపించాడు. వివిధ దేశాల రాజకీయ వ్యవస్థలను అమెరికా, పశ్చిమ యూరప్‌లతో పోల్చిచూడటం విశ్లేషకులకు అలవాటు. దేశాధ్యక్ష పదవి రెండు పర్యాయాలు ఉండాలనేది కూడా అటువంటిదే. అమెరికాలో కార్పొరేట్ శక్తులు- మీడియా నాయకులకు ప్రజలలో ఆదరణ కల్పించి దేశాధ్యక్ష పదవి పొం దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అక్కడున్న రాజకీయ వ్యవస్థ ఈ రెండు పర్యాయాల భావనను బలోపేతం చేసింది. కానీ మిగతా దేశాల్లో ఈ విధానం ఇబ్బందికరమైంది. దేశంలో ఒక నాయకు డు అధికారంలోకి రావడానికి చాలాకాలం పడుతుంది. ప్రత్యేకించి వర్ధమాన సమాజాల్లో దార్శనికత గల, సమర్థుడైన నాయకుడు లభించడం అరుదు. అటువంటి నాయకుడి పదవీకాలంపై పరిమితులు విధించడం వల్ల దేశం నష్టపోతుంది. రష్యా పరిస్థితి కూడా ఇటువంటిదే. అయితే పుతిన్ ఇప్పటికే ఇరువై ఏండ్లు పరిపాలించారు. ఆయన ఎల్లకాలం ఉండరు. భవిష్యత్తులో బలమైన నాయకులున్నా లేకున్నా బలమైన పార్లమెంటరీ వ్యవస్థను నెలకొల్పాలని ఆయన భావిస్తుండవచ్చు. తన తర్వాత కూడా పాలక వ్యవస్థ బలంగా పాదుకోవాలని, దేశం భద్రంగా ఉండాలనీ కోరుకోవచ్చు. భారత్ వంటి దేశాలకు అమెరికా, చైనాతో పోలిస్తే రష్యాతో సాన్నిహిత్యం ఎక్కువే. రష్యా రాజ్యాంగ సంస్కరణలు ఆ దేశానికి, ప్రపంచానికి సుస్థిరతను అందించాలె.

# రథ సప్తమి ఏర్పాట్లు పరిశీలన

## జిల్లా కలెక్టర్ నివాస్, ఎస్పీ అమ్మిరెడ్డి



శ్రీకాకుళం: అరసవల్లిలో ఫిబ్రవరి 1వ తేదీన జరిగే రథ సప్తమి వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె నివాస్, జిల్లా పోలీసు సూపరింటిండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి శని వారం పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, వచ్చే భక్తులకు సౌకర్యాలు, పార్కింగు తదితర ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులు ఆలయ పరిసరాల్లోకి రావడం, స్వామి వారిని సందర్శించుకుని బయటకు వెళ్ళడం వరకు జరిగే ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ భక్తులు ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తిశ్రద్దలతో దైవదర్శనం కలిగే విధంగ ఉండాలనే ఆలోచనతో ఉన్నామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన రథ సప్తమి కార్యక్రమం ఉండగా ముందు రోజు అనగా జనవరి 31వ తేదీ అర్ధరాత్రి 12.30 గంటల నుండి రథ సప్తమి పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని అన్నారు. అర్థ రాత్రి నుండే భక్తుల తాకిడి ప్రారంభం అవుతుందని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉంటాయని చెప్పారు. విఐపి, 5 వందల రూపాయల టికెట్, వంద రూపాయల టికెట్, విరాళాలు అందించిన కుటుంబాలు, ఉచిత దర్శనం లైన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రధాన ద్వారం వద్ద నుండే వి.ఐ.పి, 5 వందల రూపాయల టికెట్ల దర్శనానికి లైన్లు ఉండే విధంగా ఏర్పాట్లు ఉంటాయని అన్నారు. 5 వందల రూపాయల టికెట్లు క్యూ లైన్ లోనే ఎప్పటి వలే విక్రయాలు చేస్తారని చెప్పారు. ఉచిత దర్శనంకు వచ్చే భక్తులకు అరసవల్లి తోట నుండి పుష్కరిణి గుండా క్యూ లైను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉచిత లైన్లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. తాగునీరు, పులిహొర ప్యాకెట్లు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పంపిణీ జరుగుతుందని వివరించారు. పార్కింగ్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పోలీసు శాఖ సమన్వయం చేస్తుందని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అందుకు భక్తులు సహకారం అందించాలని కోరారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఐదు వైద్య శిబిరాలు ఉంటాయని అందులో రెండు గుడి లోపల ఉంటాయని, మూడు బయట ఉంటాయని చెప్పారు. అగ్నిమాపక శాఖ రిస్క్యూ బోటు, గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఇపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు.

పోలీసు సూపరింటిండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి మాట్లాడుతూ జనవరి 31 నుండి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు కంట్రోల్ రూంనకు అనుసంధానంకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఏ.భార్గవ తేజ, ఆర్డీవో ఎం.వి.రమణ, ఆలయ ఇఓ వి.హరి సూర్య ప్రకాష్, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, డిఎస్పీలు సిహెచ్ జివి ప్రసాద్, డిఎస్ఆర్వీఎస్ఎన్ మూర్తి, ఇపిడిసియల్ ఎస్ఇ ఎన్. రమేష్, డిఇ పాత్రుడు, డిఎంహెచ్ఓ డా.ఎం. చెంచయ్య, మత్స్య శాఖ జెడి డా.వి.వి.క ృష్ణ మూర్తి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.గీతాదేవి, అర్ అండ్ బి డిఇ గణపతి, జలవనరుల శాఖ డిఇ గనిరాజు, అగ్నిమాపక శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు, ప్రజా రవాణా శాఖ డిప్యూటి సిటిఎం జి.వరలక్ష్మి, పీఆర్ఓ బి.ఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకాని విశాఖపట్నంకు చెందిన బి.రామమూర్తి,అరుణ దంపతులు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మే 31వ తేదీన రామమూర్తి,అరుణ ల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# పంచాంగం

మాసం : పుష్య; తిథి: నవమి ఉ.7.03; దశమి తె.5.18, విశాఖ రా.2.25; ఉ.వ.9.00ల 10.31; తె.వ.6.17ల

ఆదివారం 19-01-2020

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం`మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# గొలుగొండలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు




గొలుగొండ : గొలుగొండలో శనివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 24వ వర్ధంతిని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, గొలుగొండ మాజీ సర్పంచ్ పి.నాగేశ్వరరావు, జోగుంపేట మాజీ సర్పంచ్ ఎస్.బాబ్జి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేడిపేటలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ కసవరాజు సత్యనారాయణ, మండల పార్టీ మాజీ వైస్ ప్రెసిడెంట్ చెల్లూరి మల్లేష్, కసవరాజు రమణ, మాజీ ఎంపిటిసి వనిమిన సత్యవతి, యలమంచిలి వరహాలమూర్తి, సగరపు సత్యనారాయణ, కసవరాజు శేషగిరి, కోటా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంగల అభ్యర్థులను అందించేందుకు ఐఐడబ్ల్యూ కృషి

విశాఖపట్నం : కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రైవేట్ పరిశ్రమల తోడ్పాటుతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వెల్డింగ్ ఇండియా (ఐఐడబ్ల్యూ) దేశంలోని వివిధ రంగాలకు నైపుణ్యం కలిగిన వారిని అందించేందుకు పలు విధాలుగా కృషి చేస్తున్నట్టు ఐఐడబ్ల్యూ ప్రతినిధి ఆర్.శ్రీనివాసన్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందడానికి నైపుణ్యం కలిగిన వ్యక్తులు అన్ని రంగాల్లో అవసరమన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో నైపుణ్యం కలిగిన వారి కొరత ఉందన్నారు. మెటల్ జాయినింగ్ టెక్నిక్ లో వెల్డింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీను అప్ గ్రేడేషను అభివృద్ధి చేసేందుకు గానూ తాము శిక్షణ, దృవీకరణ చేపట్టామన్నారు. ఈ రంగంలో సవాళ్లు, సమస్యలు, నిర్వహణ అంశాలు చర్చించేందుకు ఫిబ్రవరి 6 నుంచి అడ్వాన్స్ వెల్డింగ్ టెక్నాలజీ అండ్ క్వాలిటీ సిస్టమ్స్ ఫర్ డెవలపింగ్ ఎకానమీస్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

# ఐఐటిజెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం: జెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మలి విడత పరీక్షలు ఏప్రిల్ నెలలో జరగ నుండగా, తొలివిడత జనవరిలో జరిగిన పరీక్షల ఫలితాలు 'పర్సంటైల్'లో వెల్లడించటం జరిగింది. ఫిట్జీ వైజాగ్ సెంటర్ నుంచి 608 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ పైన సాధించగా 169 మంది 95 పర్సంటైల్ పైన మరియు 298 మంది 90 పర్సంటైల్ సాధించారు. కార్తిక్ పొంతుల 99.945 పర్సంటైల్ తో ప్రథమ స్థానంలో నిలువగా, రేవంత్ వాసిరెడ్డి 99.914, రక్షన్ తేజ. బి 99.868, కె. భరత్ కల్యాణ్ రామ్ 99.848, జి నాగ వెంకట సాయి కుమార్ రెడ్డి 99.838 పర్సంటైల్ సాధించారు. ఫిట్టీ జాతీయ స్థాయి ఫలితాలు - ఇద్దరు విద్యార్థులు నిషాంత్ అగర్వాల్ మరియు నిసార్ట్ ఛాదా 100 పర్సంటైల్ సాధించారు.

వీరితో పాటు 12రాష్ట్రాల లో ఫిట్టి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు.

ఈ సందర్భంగా సెంటర్ హెడ్ పెండేల. మస్తాన్ రావు మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లి తండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

# ఫెలోషిప్ పాస్టర్లు ఐక్యమత్యంగా ఉండాలి

దేవరాపల్లి : మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాన్ని బలోపేతం చేసి అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ప్రముఖ దైవజనులు బిషఫ్ కె స్టీపెన్ ప్రసాద్ అన్నారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశము వాకపల్లి గ్రామం లో గ్రేస్ చర్చలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్. జె సాల్మన్ రాజ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో విశాఖపట్నానికి చెందిన ప్రముఖ దైవజనులు బిషప్ కె స్టీఫెన్ ప్రసాద్ ముఖ్య సందేశం అందజేశారు. బిషప్ డాక్టర్. గొర్లె టై ట స్. వాక్యోపదేశం చేశారు. నిస్సి మినిస్ట్రీస్ తరపున కొంత మంది దైవజనులు అనేకమైన గిరిజన, పల్లె ప్రాంతాలలో ఏసుక్రీస్తు పరిచర్య కొనసాగిస్తున్నా వారిని ప్రోత్సహిస్తూ నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ గొర్లె టైటస్ మెగా ఫోన్ లు అందజేశారు. ఇప్పటివరకు సుమారు 60 మెగా ఫోన్ లు పంపిణీ చేశారు. ఒక్కో మెగాఫోన్ 7000 రూపాయలు విలువైన ఫోన్లు పాస్టర్స్ కు అందజేశారు. అంతేకాకుండా విశాఖపట్నం నుంచి వచ్చిన దైవజనులు పాస్టర్స్ అందరికీ లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లాజరస్. పాస్టర్. దావీదు, రాజారావు. పాస్టర్ అభిషేక్ , బ్రదర్.ప్రవీణ్ మచ్చ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నాతవరంలో ఎన్టీఆర్ వర్ధంతి

నాతవరం : నాతవరంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 24వ వర్ధంతిని నిర్వహించారు. టీడీపీ నాయకులు నాతవరం మెయిన్‌రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మాజీ ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి అప్పిరెడ్డి మాణిక్యం, టీడీపీ నాయకులు సీతారామ్, శెట్టి లోవ, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







**CHANGE OF NAME**

I, GUNTREDDI SUNEETHA (Old name) W/O. SAMBANGI SREERAMA MURTY NAIDU, R/O.Plot No-34, Aishwarya apartments, FACCR Layout, Kailash metta, Asilmetta, Visakhapatnam-530002. Changing my name from GUNTREDDI SUNEETHA (Old name) to SAMBANGI SUNITHA (NEW NAME), henceforth | am being called as SAMBANGI SUNITHA (NEW NAME) for all purposes.

**CHANGE OF NAME**

I, CHIDELLA SREENIVASA RAO (Old name) S/o. CHIDELLA RAMAMOHANA RAO, R/O.D.No-2-33, Raju Garu Beedu, Payakarao peta, Visakhapatnam-531126. Changing my name from CHIDELLA SREENIVASA RAO (Old name) to CHIDELLA SRINIVASA RAO (NEW NAME), henceforth I am being called as CHIDELLA SRINIVASA RAO (NEW NAME) for all purposes.

**IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM**
**O.S.1073/2019**

Between:
**GIDUTHURI VASUDEVA RAO** ...Plaintiff
And:
**KASARAPU GANGADHAR RAO & 2 Others** ...Defendants

**SUIT SUMMON**

To,
**Defendants :**
**D-1 :KASARAPU GANGADHAR RAO,** S/o.Pyddayya, Hindu, aged about 43 years, D No.53-22-4, Maddila Palem, Visakhapatnam-13.
**D-2 :NATTI CHINNA RAO,** S/o.Venkata Rao, Hindu, aged about 56 years, D No.9-4-16, New Gajuwaka, Visakhapatnam-26.
**D-3 :DEVADA VEKATA NANAJI,** S/o. Appala Naidu, Hindu, aged about 52 years, D No.1-17, Vemulapudi, Visakhapatnam-531117.

Take notice that the above named plaintiff has instituted the above suit against both of you for a sum of **Rs.10,25,200/-** with interest and costs. Both of you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above suit on **27.01.2020 at 10.30 A.M.** In default of your appearance on that day the suit will be heard and determined in your absence.

**ADAPA VENKATESWARA RAO,**
Advocate,
D.No. 44-45-35,Narendra Nagar,
Visakhapatnam-16.

# భిన్నత్వంలో ఏకత్వం ఈ గంధోత్సవం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం శివారున గల హజరత్ షేక్ మదీన పాచ్యా మరియు షారహ మతుల్లా ఔలియా వార గంధోత్సవం 2020 జనవరి 20వ తేది నుండి 22 వరకు అత్యంత వైభంగా జరపటానికి సనాహాలు చేసునారు. హిందువులకు తొమ్మిదిమూరల నవాబుగా ముస్లింలకు నాగజ్వలీబాబా గా రాషం వ్యాప్తంగా ప్రసిద్ధి చెందినది. ఈ ఉరుస్ ఉత్సవానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది భకులు వచి బాబాను దర్శించుకొని వారి కోర్కెలు నెరవేరాలని కోరుకుంటారు. 350 సంవతరాల చరిత్ర కల్గిన ఈ దర్గాకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు విచేసి బాబా ఆశీసులు అందుకుంటారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కమిటి వారు అన్ని ఏర్పాట్లు చేస్తారు. 2020 జనవరి 20వ తేది మధ్యాహ్నం 2గంటలకు ముస్లిం అంజుమన్ వ్యవస్థాపకుడు స్వర్గీయ యం.ఎ. సత్తార్ ఇంటి వద్ద నుండి గంధం ఊరేగింపు మేళతాళాలతో బయలుదేరి దర్గాకు చేరుకుంటుంది. తదుపరి రాత్రి 7 గంటలకు హైదరాబాద్ వారిచే తయారు చేసిన పచ్చటి వస్త్రాన్ని బాబా వారికి అలంకరించి ఖురాన్ పఠనంతో గంధాన్ని బాబా సమాధికి పూస్తారు. బాబాకు పూసిన గంధాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం వైయస్ఆర్ సిపి కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మాజీ శాసనమండలి సభ్యులు బొడ్డు భాస్కరరామారావు, వై.యస్.ఆర్.సి.పి. నాయకులు గోలి రామారావు, మాజీ ముప్పన మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, లలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనువాసు, మంజు వై.యస్.ఆర్.సి.పి.నాయకులు కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, నెక్కంటి సాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాల రాజబాయి, మాజీ హాస్పటల్ కమిటి చైర్మన్ బొడ్డు బంగారు బాబు, జనసేన నాయకులు తుమ్మల బాబు, అఖిలపక్ష నేతలు, పెద్దాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు రంధి సత్యనారాయణ, రాష్ట్ర కర్ణిబత్తుల సంఘ ఉపాధ్యక్షులు విశ్వనాధ సత్య పరదేశి, మాజీ వైస్ చైర్మన్లు త్సలికి సత్యభాస్కరరావు, కొరుపూరి రాజు, తెలుగుదేశంపార్టీ సెక్రటరీ తూతిక రాజు అతిథులుగా హాజరవుతారన్నారు. దర్గాకు ఎటువంటి ఆస్తులు లేకపోయిన దాతల సహకారంతో ఇక్కడ 2020 జనవరి 22వ తేదీన పేదలకు అన్నదానం



జరుగుతుంది. పారిశుధ్య విధులు మున్సిపల్‌శాఖ నిర్వహిస్తుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. రాత్రి 9 గంటలకు మిమిక్రీ. ట్రాక్ మ్యూజికల్ పోగ్రాం జరుగుతాయి. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో హిందు, ముస్లిం సోదరులు ఉత్సవంలో పాలుపంచు కుంటారు. ఈ కార్యక్రమాన్ని ఉరుస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని దర్గా కమిటి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ ఆలీ తెలియజేశారు.

# బోడిగపుట్టు గ్రామంనకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలి

**గిరిజన సంఘం నాయకులు కె.లక్ష్మణ్**



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బోడిగపుట్టు గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంది ఈ పంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో మంచినీటి స్కీము మంజూరు చేశారు అయినా పని పూర్తి చేయకుండా ఆపివేయడం జరిగింది నీరు లేక గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు మంచి నీరు లేక సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి ఊట నీరు తెచ్చుకొని త్రాగ వలసి వస్తుం దని దీనివలన మలేరియా టైఫాయిడ్ అంటు వ్యాధులు వస్తున్నాయని ఇంత వరకు త్రాగునీరు గురించి గిరిజన సంఘం తరపున ప్రభుత్వంనకు ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఉపయోగం లేకుండా పోయిందని గిరిజన సంఘం నాయకుడు కె.లక్ష్మణ్ పత్రికలకు తెలిపారు.

ఇకనైనా గిరిజన ప్రజలకు త్రాగు నీరు ఇచ్చి ప్రజలకు జబ్బుల బారినుండి విముక్తి కల్పించాలని ప్రభుత్వాధికారులను వారు కోరారు ఈ కార్యక్రమంలో విశ్వనాథం, రామమూర్తి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 20న కె.కోటపాడులో మారిడిమాంబ తీర్థం

**- భారీ స్థాయిలో ఎడ్ల పరుగు ప్రదర్శన**



దేవరాపల్లి, కె.కోటపాడు : మండల కేంద్రం కె. కోటపాడు గ్రామంలో వెలిసిన మారిడిమాంబ తీర్ధ మహోత్సవం ఈ నెల 20న సోమవారం జరగనున్నట్లు మండల వైయ స్సార్సీపీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ జగన్ మోహన్ తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం గ్రామ పురవీధుల్లో భారీ ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో భారీ స్థాయిలో ఎడ్ల పరుగు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు హాజరవుతారని తెలిపారు. ఎడ్ల పరుగు ప్రదర్శనలో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతి అంద జేయనున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

**- ఒక ముద్దాయి అరెస్టు - కేసు నమోదు**

పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఎంఆర్‌కె. దాస్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండల పరిధిలో దాడులు నిర్వహించడమైనది. దివిలి గ్రామ పరిధిలో 20 లీటర్ల నాటు సారాయితో గెద్దాడ నాగమణి అను స్త్రీ ని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనది. సదరు సారాయిని సరఫరా చేసిన పెంకే శ్రీను అను వ్యక్తిని ఈ కేసులో అరెస్టు చేయవలసియున్నది. ఈ దాడుల్లో ఎంఆర్‌కె. దాస్, జె.విజయకుమార్, కె.తాతా రెడ్డి మరియు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

దేవరాపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలకు సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చిన యోధుడు దివంగత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు అని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ మాడుగుల నియోజక వర్గం ఇంచార్జ్ గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో శనివారం దివంగత నేత ఎన్టీఆర్ 24వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక నాయకులు అల్లు అబద్ధం పాన్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయ కులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి రావాడ సింహాద్రి నాయుడు, పోతల పాత్రు నాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యు రాలు గాలి వరలక్ష్మి, దొగ్గ అన్నం నాయుడు, వై. కరుణాకర రావు, బండారు రామారావు, గాలి రవికుమార్, సి.హెచ్. సూర్య నారాయణ, కె.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిచాలి

యానాం : దశవ్యాప్తంగా ఆదవారం జరిగె పల్స పొలయో కార్యక్రమంలో 5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి చుక్కల మందు వేయించాలని రోటరీ క్లబ్ ఫ్రెంచి యానాం అధ్యక్షుడు గాజుల బ్రహ్మానందం (బాబి) కోరారు. ఈ మేరకు స్థానిక జివిఎస్ రెసిడెన్స్ సమావేశపు హాల్లో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తల్లిదండ్రులు తప్పకుండా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు అందరికీ తప్పనిసరిగా చుక్కల మందు వేయించాలన్నారు. పోలియో నిర్మూలన కోసం అంగవైకల్యం లేని జీవితాన్ని చిన్నారు లకు అందించేందుకు గాను మూడు దశాబ్దాలుగా రోటరీ క్లబ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బళ్ళ శక్తి ,బంగారం, కాటంశెట్టి రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి తూ.గో.జిల్లా విరవాడ గ్రామానికి చెందిన పెదపూడి. సత్యారావు, సూర్యవతి దంపతులు రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం డిశంబరు 20వ తేదీన సత్తియ్య,అప్పయ్యమ్మ ల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

# రహదారి భద్రతపై 'డెత్ స్టాప్' అవగాహన చిత్రం




విశాఖ సిటీ : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అధినేత అయినటువంటి ఆర్. మణి భూషణ్ కుమార్ దర్శకత్వంలో రాబోతున్న డెత్ స్టాప్ చిత్రాన్ని టైటిల్ ప్రకటన చేశారు. 31వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా. విశాఖపట్నం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్, గంభీరం వద్ద వారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో రహదారి ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్నందున వాటి నివారణకు రెండే రెండు మార్గాలు ఉన్నాయన్నారు. మొదటిది ప్రజల్లో అవగాహన, రెండోది ఆచరణ, రహదారి భద్రత పాటించాలని అన్నారు. అందువల్ల వారి కుటుంబానికి మరియు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని, ఏటా సుమారు 8 వేల మంది రహదారి ప్రమాదల బారిన పడుతున్నారని, రహదారి భద్రత సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అవగాహన లోపం వల్ల సుమారు ఆరు శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక చైతన్యం కలిగించే చిత్రాలు రావాలని, తన స్వీయ నిర్మాణ దర్శకత్వంలో రాబోతున్న డెత్ స్టాప్ చిత్రం విడుదలకు సిద్ధం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ఈ నెల 18 నుంచి 25 వరకు జరుగుతాయని ఈ మధ్యలో డెత్ స్టాప్ టైటిల్ ఆవిష్కరణ కూడా జరుపుతామని. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆవిష్కరిస్తారని తెలియపరిచారు.

రహదారి భద్రత జీవితంలో ఒక భాగం. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

త్వరలో రహదారి భద్రత అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేస్తామని సేవ కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని అందరి సహకారం కావాలని కోరారు.

# విశాఖను పరిపాలన రాజదానిగా ప్రకటించాలని నేడు ర్యాలీ



భీమునిపట్నం : ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నాన్ని పరిపాలన రాజదానిగా ప్రకటించాలని కోరుతూ మద్దతుగా ఆదివారం తగరపువలస అంబేద్కర్ జంక్షన్ నుంచి బారి జన సమీకరణతో ర్యాలీ కి మద్దతుగా వర్తక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంఘాలు , వైసిపి నాయకులు, కార్యకర్తలు, రాజదానికి మద్దతుగా పాల్గొనాలని, ఈ ర్యాలీ లో పర్యాటక, సాంస్కృతిక, శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) పాల్గొంటున్నారని వైసిపి నాయుకులు తెలిపారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి శనివారం ప్రాకారసేవ ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన వెండి తిరుచ్చిపై ఆశినులు గావించి భక్తుల గోవింద నామస్మరణాలు,మేళ,తాళాలు సడుమ శ్రీ స్వామి,అమ్మవార్లను ముమ్మారు ప్రాధాన రాజగోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో త్రినాధరావు,ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ లక్ష్మణస్వామి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 3వ జాతీయస్థాయి ఆకర్షణీయ నగరాల సమావేశపు ఏర్పాట్లను సమీక్షిస్తున్న కమిషనర్

విశాఖపట్నం : తే 24.01.2020 మరియు 25.01.2020 దిలలో 3వ జాతీయ స్ధాయి ఆకర్షణీయ నగరాల ముఖ్య కార్యనిర్వహణాధికారుల సమావేశము. ఆంధ్రాయునివర్శిటీ కన్వెన్షన్ హాలునందు జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో మన దేశంలో గల సుమారు ఆకర్షణీయనగరాలు, జాతీయ మరియు రాష్ట్ర స్ధాయి ప్రముఖులు పాల్గొనుచున్నందున, వారికి చేయవలసిన, వివిధ రవాణా, వసతి మరియు క్షేత్రస్థాయి పర్యటన ఏర్పాట్లు చేయుటకుగాను, కమిషనర్ తనఛాంబర్‌లో జివియంసి ఉన్నతాధికారులతో సమావేశమై, జరుగుచున్న ఏర్పాట్లు గూర్చి సమీక్షించారు.

ఆకర్షణీయ నగరాల సమావేశమునకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా నిర్వహణ చేయుటకుగాను అందరు ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి, సమావేశము విజయవంతం అయ్యేటట్లు చూడాలని కోరారు. సమీక్షా సమావేశములో అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వర్లు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వేణుగోపాలరావు,



పి.శివప్రసాదరాజు, కె.శ్యాంసన్‌రాజు, చీఫ్ సిటీప్లానర్ డి.విద్యుల్లత, స్మార్ట్‌సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24న నన్నయ స్నాతకోత్సవం

### - గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ రాక - వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు వెల్లడి

కాకినాడ : ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ 11వ మరియు 12వ స్నాత కోత్సవాలను ఈ నెల 24వ తేదిన నిర్వ హిస్తున్నామని, దీనికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ హాజరవుతారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుతెలిపారు. విశ్వ విద్యాల యంలో శనివారం స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను వీసీ వెల్లడిం చారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయంలో ఈ నెల 24వ తేదిన ఉదయం 10 గంటలకు స్నాతకోత్సవాన్ని నిర్వహిస్తు న్నామని దీనిలో రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ హాజరై పట్టాలను, పతకాలను అందజేస్తారని అన్నారు. ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ యూని వర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ఛాన్సలర్ మరియు పాలర మండలి ఛైర్మన్ ఆచార్య కె.సి.రెడ్డి హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. అలాగే నాయకులు, ఉన్నతాధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు, అకడమిక్ సభ్యులు, గోదావరి సాధన సమితి సభ్యులు వంటి ప్రముకులు దీనిలో పాల్గొంటారని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వ విద్యా లయం పరిధిలోని పీజీ, పీజీ డిప్లొమా, యూజీ పీజీ ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన 2018 మరియు 2019 విద్యా సంవత్సరాలకు చెందిన విద్యార్థులు ఇప్పటికే స్నాతకోత్సవానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ నన్నయ విశ్వ విద్యాలయ వెబ్ సైట్ లో పొందుపరచిన సూచనలను పాటించి స్నాతకోత్సవానికి హాజరుకావాలని తెలిపారు. అలాగే పిహెచ్.డి, గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు పట్టాలను, పతకాలను గవర్నర్ చేతుల మీదుగా



వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

అందించడం జరుగుతుందని చెప్పారు. కావున స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసు కున్న విద్యార్థులు, పరిశోధకులు, బంగారు పతాకాలు సాధించిన విజేతలు తప్పక హాజరై జయప్రధం చేయాలని తెలియజేశారు. యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

# నేటి నుంచి అఖిల భారత ఇంటర్ రీజినల్ వాలీబాల్ టోర్నీ

యానాం : అఖిలభారత స్పోర్ట్స్ ఆధారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఇంటర్ రీజినల్ వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ఆదివారం విలేకరులకు తెలిపారు. స్థానిక వైఎస్సార్ ఎసి ఇండోర్ స్టేడియంలో పుదుచ్చేరి అరోగ్య, పర్యాటక, ఇరిగేషన్, క్రీడా శాఖల మంత్రి మల్లాడి కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి జి నారాయణ రాజ్ ,పరిపాలనా ఆదికారి శివ రాజ్ మీన లు పోటీలు పారంభించనున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఉన్న సాయ్ రీజినల్ సెంటర్లలోని క్రీడాకారులు తమ క్రీడాప్రతిభను చాటనున్నారని తెలిపారు.

ఛండీఘడ్ రీజినల్ పరిధిలోని జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఛండీఘర్, లక్నో రీజినల్ సెంటర్ నుంచి ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ , కేరళ రీజినల్ పరిధిలోని కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి. లక్ష్మీద్వీప్, వెస్టర్న్ రీజినల్ సెంటర్ నుంచి గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, సౌత్ సెంటర్ నుంచి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, సెంట్రల్ రీజినల్ సెంటర్ నుంచి మధ్యప్రదేశ్, ఛత్తీర్, నార్లరన్ సెంటర్నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, వీటితో పాటు ఆర్మీ బోయ్స్ స్పోర్ట్స్ కోయ్ జట్లు తలపడనున్నాయని తెలిపారు. ఈ పోటీల 22న ముగింపు కార్యక్రమంలో పుదుచ్చేరి అరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణా రావు, తెలంగాణ రాష్ట్ర మంత్రి జి జగదీష్ రెడ్డి, విశాఖపట్నం ఎమ్మెల్యే వాలీబాల్ అసోసియేషన్ అద్యక్షుడు పి.నాయుడు (గనబాబు) ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోషియేషన్ అధ్యక్షుడు జి నారాయణరాజు. పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమీషనర్ గౌరి సరోజ. ఎస్ పి భక్తవత్సలం, డెలిగేట్ డీఎ సాయినాథ్ హాజరవుతారని తెలిపారు. క్రీడా కారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసామన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో జాతీయస్థాయిలో టోర్నమెంట్ను యానాం కు కేటాయిస్తున్నారని తెలిపారు . 2020 సంవత్సరంలో షటిల్ టోర్నమెంట్ చేయడానికి అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారిణి సింధుతో మాట్లాడానని ఆమె అంగీకరించారని తెలిపారు. విశాఖలో సింధు బాడ్మింటన్ అకాడమీ స్థాపనకు 5 ఎకరాల స్థలం అడుగుతున్నారని ఇప్పటికే సిఎం జగన్ కు ఆమె తెలిపారని తాను సైతం స్థలం విషయంలో సహకారానికి, ఆయనకు తెలుపుతానని చెప్పారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమాలు, సాయ్ అకాడమీ ఇన్చార్జ్ లింగేశ్వరరావు, ముత్తుకేశవులు, తదితరులు పర్యవేక్షణలో జరగనున్నాయి అన్నారు.

## జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌లో శ్రీ సాయి జూనియర్ కాలేజి విద్యార్థుల ప్రతిభ

యానాం : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) వారు ప్రకటించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ మెయిన్స్) జనవరి 2020 ఫలితాలలో యానాం శ్రీ సాయి జూనియర్ కాలేజి విద్యార్థులు యానాం రీజియన్‌లోనే ఫస్ట్ మరియు సెకెండ్ ర్యాంకులు సాధించడమే కాక పుదుచ్చేరి స్టేట్ లెవిల్‌లో టాప్ 10లో ర్యాంకులు సాధించడం జరిగింది. పుదుచ్చేరి స్టేట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు 99.01 శాతం వస్తే మన యానాంలో మా విద్యార్థి కొమ్ముల ఎస్ఎస్ఎస్ శ్రీరామ సరత్ చంద్ర 98.68శాతంతో యానాం రీజియన్ ఫస్ట్ ర్యాంకు మరియు వేదగిరి సాయి తరుణ్ 92.61 శాతంతో యానాం రీజియన్ సెకెండ్ ర్యాంకు సాధించడమే కాకుండా పుదుచ్చేరి స్టేట్ లెవెల్‌లో టాప్ 10లో ర్యాంకులు సాధించారు. మా కాలేజీలో జెఇఇ (మెయిన్స్) కోచింగ్ ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లోనే ఇద్దరు విద్యార్థులు పుదుచ్చేరి స్టేట్‌లెవెల్ మరియు యానాం రీజియన్‌లోనే ఫస్ట్ మరియు సెకెండ్ ర్యాంకులు సాధించడం జరిగింది. ఇంతటి ఘన





విజయాన్ని సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను వారికి ప్రత్యేక కోచింగ్ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని కళాశాల ఛైర్మన్ నల్లం నాగబాబు, డెరెక్టర్స్ నల్లం రాము, ఆకుల బాబి మరియు ప్రిన్సిపాల్ మట్టపర్తి లోవరాజు అభినందించడం జరిగింది.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 24వ వర్ధంతి కార్యక్రమం శనివారం 15వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వార్డులో వివిధ ప్రాంతాల్లో జరిగింది. శ్రీనగర్, పాలికల వారి వీధి మరియు మండా వారి వీధుల్లో అన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలదండలు వేసి ఎన్‌టిఆర్ అమర్ రహే అని నినదించారు. ఈ కార్యక్రమంలో అందరికీ పండ్లు, మిఠాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వీరారావు బుజ్జి, బాబీ, హేమలత, రమణారావు, గుర్రాచారి, శంకర్ రెడ్డి, వెంకన్న, ఆశిష్, రమేష్, కనకరావు, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 24వ వర్ధంతి వేడుకలు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కీ.శే.దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 24వ వర్ధంతిని పురష్కరించుకుని అన్నవరం టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు బండారు రాంబాబు,పలివెల. సతీష్ అద్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం మరియు వారి అభ్యున్నతి కోసం అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టి ఆంధ్రరాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మహనీయుడు స్వర్గీయ ఎన్టీ.రామారావు అని అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాలకు గ్రామ స్థాయి నుండి పంచాయతీ, మండల స్థాయిలో పదవులకు పెద్దపీట వేసింది కూడా స్వర్గీయ ఎన్టీ.రామారావు అని కొనియాడారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కి ప్రతిపక్షం క్రొత్త కాదని ప్రస్తుతం అధికార పార్టీ నియంతగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని వక్తలు విమర్శించారు. ఈ



కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజాల. చిట్టిబాబు, మడ్డు వీరబాబు, సరమర్ల. మధుబాబు, పసుపులేటి.గంగాధర్, బండారు. సురేష్,మెరపల. నర్సయ్య,గంపల.లోవరాజు, పలివెల తలుపులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో ఘనంగా ఎన్‌టిఆర్ 24వ వర్ధంతి

సింహాచలం: 98వ వార్డు పరిధి సింహాచలంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 24 వ వర్ధంతి వార్డు నాయకులు ఘనంగా నిర్వహించారు ముందుగా చిత్ర పటానికి పూలామాలలు వేసి ఎన్‌టిఆర్ ని స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఆయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ మాజీ ఎం ఎల్ ఏ కర్రి సీతారాం వార్డుఅధ్యక్షుడు పిశిని వరహానరసింహం, టీడీపీ స్పోక్స్ పర్సన్ సతివాడ శంకర్ రావు సీనియర్ నాయకులు గుసిడి శంకర్ రావు పంచదార్ల శ్రీను మేకా కాసు గోపాల్ గుసిడి బాబు తదితర నాయకులు, కార్య కర్తలు పాల్గొని నివాళులు







విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరాం ఆధ్వర్యంలో జీవీఎంసీ 8వ వార్డు ఆదర్శనగర్ పరిధిలో నిర్వహించారు, ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటి వ్యక్తి మన తెలుగు వాడు అవ్వడం మనం చేసుకున్న అదృష్టం అని, నేటికి కూడా ఆయన్ని చూసి తెలుగు ప్రజలు గర్విస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, కళావతి, రాజు, రాములమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యా లయంలో నిర్వహించిన రక్త ధన శిబిరం లో చోడే వెంకట పట్టాభిరాం, వెలగపూడి రామకృష్ణ బాబు పరీక్షలు చేసుకున్నారు.

## ఘనంగా అంతకాపల్లిలో

# నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామంలో శ్రీ కోదండ సీతారాముల ఆలయం దగ్గరలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు24 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సబ్బ వరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గ్రామ ఉపసర్పంచ్ మిడతాడ మహాలక్ష్మి నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ తెలుగు జాతి ముద్దుబిడ్డ ప్రపంచ వ్యాప్తి తెలుగు ప్రజలందరూ ఆప్యాయంగా పిలుచుకునే అన్న మరియు అభిమానులు పాలిట దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఎన్టీ రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయ రంగ ప్రవేశం చేశాడు అన్నారు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాది పత్యానికి తెరదించుతూ క్రైవసం చేసుకున్నా మహానేత ఎన్టీరామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ పాల



సంఘ అధ్యక్షుడు బోకం సూర్యనారాయణ, కొల్లి అప్పల నాయుడు జక్కాన సత్యనారాయణ, బోడ్డి రామానాయుడు సబ్బ వరపు నరసింహమూర్తి సబ్బవరపు సూర్యనారాయణ సబ్బవరపు గాంధీ గొర్లి రామనాయుడు బోకం కేసరి బోకం శ్రీనివాసరావు వెన్నెల స్వామి మిడతాడ ఈశ్వరరావు, శ్రీకాకుళపు ఈశ్వరరావు, సమ్మింగి కృష్ణ ,గోటివాడ గంగరాజు ఒమ్మి రామ అప్పారావు యు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డిపాలెంలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించిన

# విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము



సబ్బవరం : ఉపాధి హామీ పథకం పనులతో కూలీలకు లబ్ధి పొందవచ్చునని విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు. సబ్బవరం మేజర్ పంచాయతీలో భాగమేనా ఆదిరెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం ఎన్ ఆర్ జి ఎస్ నిధుల మూడు లక్షల రూపాయలతో ఉపాధి హామీ పనులు ను విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల తో కూలీలకి లబ్ధి పొందవచ్చునని అన్నారు. పంట కాలువలు నిర్మాణానికి 3లక్షల నిధులు కేటాయిం చారని అన్నారు ఈ కార్యక్రమంలో కోటాన కోటయ్య బైలపూడి దేముడు బాబు బండారు దేవుడు బాబు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### ధర్మసాగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపిపి సుకల రమణమ్మ

నర్సీపట్నం : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 24వ వర్ధంతి సందర్భంగా శనివారం అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ నర్సీపట్నం ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. నర్సీపట్నంని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. నర్సీపట్నం జిల్లా కేంద్రంగా ప్రకటించే విధంగా ప్రయత్నిస్తున్నారా లేదో వైసిపి నాయకులు తెలియజేయాలన్నారు. గెలిచిన వెంటనే మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నులను తగ్గిస్తామని ప్రకటించిన నాయకులు ఇంత వరకు తగ్గించలేదన్నారు. అప్పుడు ఇంటి పన్నులు పెంచిన నాయకులే ఇప్పుడు వారితో కలిసి ఉన్నారని, వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పన్నులను తగ్గించాలన్నారు. బలిఘట్టంలో నిర్మించిన గ్రూపు హౌసింగ్ ఇళ్లు వెంటనే ప్రారంభించాలన్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రుత్తల యర్రా పాత్రుడు, నర్సీపట్నం మాజీ ఎంపిపి సుకల రమణమ్మ, వేములపూడి మాజీ ఉప సర్పంచ్ బోళెం రామ్‌ప్రసాద్, నర్సీపట్నం



మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, నాతవరం, గొలుగొండ మాజీ ఎంపిపిలు శింగంపల్లి సన్యాసిదేముడు, లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా ధర్మసాగరం గ్రామంలో మాజీ ఎంపిపి సుకల రమణమ్మ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలి

## భాజాపా జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్




కాకినాడ: రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలని భాజపా కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భాజపా జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ ఆధ్వర్యంలో నగర కమిటీ నాయకులు శనివారం కలెక్టర్ వద్ద నిరసన వ్యక్తం చేసారు.అనంతరం జిల్లా కలెక్టర్ మురళీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తొలిత ఇంద్రపాలెం లాకుల వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా అన్ని పక్షాలు అమరావతి రాజధానిగా ఉండాలని గతంలో తీర్మానించాయని, అక్కడే కొనసాగించడం సమంజసమన్నారు. రాజధాని అంశం 29 గ్రామాల ప్రజలతో ముడిపడిన వ్యవహారం కాదని, ఇది పరిపాలనా సౌలభ్యం, ప్రజా సౌకర్యాలతో ముడిపడిన అంశమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.9వేల కోట్లు ఖర్చు పెట్టామని గత ప్రభుత్వం ప్రకటించిందన్నారు.తెలుగుదేశం,వైఎస్సార్‌సీపీ పరస్పర ఆరోపణలు చేసుకుంటూ భూదందాలకు పాల్పడుతున్నాయని దుయ్యబట్టారు. సంకుచిత రాజకీయాలకు అతీతంగా భాజపా రాష్ట్ర ప్రయోజనాల కోసం అంకితమై నిర్ణయాలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య ,రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు వేటుకురి సూర్యనారాయణ రాజు, పైడా వెంకట నారాయణ , దాట్ల సూర్యనారాయణ రాజు, పెదిరెడ్డి రవికిరణ్ కార్పొరేటర్ సాలిగ్రామ లక్ష్మి ప్రసన్న ,కర్రి సత్య నారాయణ రాజు, రాంబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, వరహాలబాబు, అనపర్తి వెంకటేష్,పురంశెట్టి సత్య రమేష్, తదితర పార్టీ నగర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

## - దేవరాపల్లి వైద్య అధికారిణి ఎస్ లలిత




దేవరాపల్లి : నేడు జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరాపల్లి వైద్యాధికారిణి ఎస్. లలిత అన్నారు. శనివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అంటూ వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వైద్య అధికారిణి మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ప్రతి తల్లి అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని తద్వారా పోలియో ని తరిమి కొట్టవచ్చునని ఆమె అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.

# ఇంటింటా సిఏఏపై అవగాహన కార్యక్రమం




విశాఖపట్నం: శనివారం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర పదాధికారుల సమావేశం జరిగింది.

నగర అధ్యక్షులు వీ రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఏఏపై అవగాహన కల్పించేందుకు జన జాగరణ అభియాన్‌లో భాగంగా ఈనెల 4వ తారీఖు నుండి గృహ సంపర్క కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి జూలా గురించి వివరిస్తున్నామని, ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు కూడా జరుగుతుందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రుపాకుల రవి కుమార్, బాల రాజేశ్వర రావు, డాక్టర్ నర్రా శేషు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు అసత్య ప్రచారం

## నక్కా రాజశేఖర్

కాకినాడ : ఈనెల 20 నుండి జరగనున్న శాసన సభ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెడుతున్నట్లు కొన్ని సంఘాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ ఖండించారు. ఆర్అండ్‌బి అతిది గృహంలో జరిగిన మాలమహానాడు (చెన్నయ) వర్గం కార్యకర్తల సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ గత పాదయాత్రలో ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని మాదిగ సోదరులకు జగన్ స్పష్టం చేసారని ఈసందర్భంగా గుర్తు చేసారు.ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నారని అటువంటి సీఎంపై అసత్యప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జి.సరోజిని,రమణి,ఎన్.భాస్కర్, టివివిఎస్ఎస్ ప్రకాష్,ప్రభాకర్, రామకృష్ణ, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో అగ్ని ప్రమాదం

ఎస్.రాయవరం: విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం లోని అరట్లకోట దళితవాడలో జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకు ఇళ్లు అగ్నికి దగ్ధమైమయ్యి వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా నివాసం ఉంటున్న ముక్కు పల్లి చంటమ్మ, కూతురు పాప గురువారం రాత్రి భోజనం చేసి గ్రామంలో మరో ఇంటికి వెళ్లారు. ఈ సమయంలో కట్టెల పొయ్యిలో నిప్పురవ్వలు చెలరేగి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. స్థానిక యువకులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఇంట్లో వస్తువులు అన్నీ కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో బాధితులకు చెందిన పది వేల రూపాయల నగదు,2 తులాల బంగారం గొలుసు, దుస్తులు, వంట సామాగ్రి, ఫర్నిచర్, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు పుస్తకాలు, పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కట్టుబట్టలతో మిగిలమని బాధితులు బోరున విలపించారు. ప్రమాద వార్త తెలుసుకున్న ఆర్ఐ మురళీకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారి 24వ వర్ధంతి కార్యక్రమం 15వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన వార్డులో వివిధ ప్రాంతాల్లో జరిగింది.శ్రీనగర్, పాలికల వారి వీధి మరియు మండా వారి వీధుల్లో అన్న ఎన్టీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలదండలు వేసి ఎన్టీ అమర్ రహే అని నినదించారు.కార్యక్రమంలో అందరికీ పండ్లు, మిఠాయిలు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శివప్రసాద్, వీరారావు బుజ్జి, బాబీ,హేమలత, రమణారావు,గుర్రాచారి, శంకర్ రెడ్డి,వెంకన్న,ఆశిష్,రమేష్, కనకరావు,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా విశాఖపట్నం లీలా మహల్ థియేటర్ జంక్షన్ లో బిస్కెట్లు, రొట్టెలు అన్నదానం ప్రోగ్రాం మాజీ కార్పొరేటర్ వానపల్లి రవి కుమార్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్, రామానంద్, జాఫరుల్లాహ్, 31వార్డ్ ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, పొడుగు కుమార్, కీర్తి ప్రసాద్, గోవింద్, టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకాని విశాఖపట్నం కు చెందిన బి.రామమూర్తి,అరుణ దంపతులు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మే 31వ తేదీన రామమూర్తి,అరుణ ల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# పేద మహిళలకు చీరలుపంపిణీ



పరవాడ:నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావు గారి 24 వ వర్ధంతి సందర్భంగా 56 వ వార్డు పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి పేద మహిళలకు చీరల పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మరియు గాజువాక నియోజకవర్గం పరిశీలకులు రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ జెర్రిపోతుల అప్పారావు ,ఎర్ర కోటేశ్వరరావు ,బోండా రమణ, అప్పికొండ నరసింహారావు ,తురు సాల శ్రీను ,అక్కి రెడ్డి శ్రీను ,గని రెడ్డి రామారావు ,గుర్రం రాజు ,దాసరి సత్తిబాబు , కరణం నర్సింగరావు ,రౌతు వరాహ నరసింహ మూర్తి ,గుర్రం చిన్నారావు ,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విరోధి నాగసూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నళినీదేవికి అవార్డు




కాకినాడ : ఉన్నం నళినిదేవి చేసిన సమాజానికి చేసిన సేవలను గుర్తించి, స్త్రీల అభివృద్ధి కోసం స్త్రీలను ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో ప్రోత్సహించేందుకు ఇతోధికంగా కృషి చేస్తున్న నోయిడా కేంద్రంగా పని చేస్తున్న అవార్డుతో సత్కరించింది. ఎంఎస్ఎంఈ, స్టార్టప్ ఇండియా మరియు సైన్స్ & టెక్నాలజీ మంత్రిత్వ శాఖలతో, 5వ వార్షికోత్సవం జరుపుకొంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో అశోక హోటల్‌లో జరిగిన సమావేశంలో ఆయా మంత్రిత్వ శాఖలతో కలిసి, ఉన్నం నళినిదేవిని వారు చేసిన సమాజానికి చేసిన సేవలను గుర్తించి, వారిని బిగ్ బాస్ 7 ఫేం మరియు బాలీవుడ్ నటి గౌహర్ ఖాన్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నళిని దేవి మాట్లాడుతూ ఈ అవార్డ్‌తో సమాజం పట్ల తనకున్న బాధ్యత మరింత పెరిగిందన్నారు.


# ప్రభుత్వ డ్రైవర్ల సంఘానికి కొత్త కార్యవర్గం



కాకినాడ : సంసాని శ్రీనివాసరావు అనే నేను...అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం తూర్పుగోదావరి జిల్లా రథసారధిగా (జిల్లా అధ్యక్షునిగా) ప్రమాణస్వీకారానికి ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నూతన అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ సమావేశంలోనే తన ప్రమాణస్వీకారంతోపాటు జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.

జిల్లాలోని వివిధ డివిజన్ల, నగర, పట్టణ, గ్రామాల డ్రైవర్ల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు సమావేశానికి హాజరై కొత్త కమిటీ ఏర్పాటుకు సహకరించవలసిందిగా సంసాని శ్రీనివాసరావు కోరారు.






# విజయానికి పేదరికం అడ్డుకాదు




- యువత క్రీడారంగానికి వెన్నెముక కావాలి
- 100 మీటర్ల హార్డిల్స్‌లో తెలుగమ్మాయికి జాతీయ రికార్డు
- యర్రాజీ జ్యోతికి సీఎంఆర్ ప్రతిభా పురస్కారం
- సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ




విశాఖ సిటీః మన విశాఖ నగరాని (కంచరపాలెం)కి చెందిన తెలుగమ్మాయి యర్రాజీ జ్యోతి చరిత్ర సృష్టించింది. సీనియర్ మహిళల 100 మీటర్ల హార్డిల్స్ లో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 100 మీ. హార్డిల్స్‌లో 13.037 సెకన్ల టైమింగ్‌తో లక్ష్యాన్ని చేరుకున్న ఆమె 2002లో అనురాధ బిస్వాల్ 13.38 సి. నెలకొల్పిన రికార్డును తిరగరాసింది.

ఈమె ఇప్పటివరకు 15 జాతీయ పతకాలు గెలుపొందటం జరిగింది. జ్యోతి కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబమైనప్పటికీ పేదరికం ఆమె విజయానికి అడ్డురాలేదు. అచంచలమైన ఆత్మవిశ్వాసంతో కృషిచేసి జాతీయ రికార్డును తిరగరాసింది.

క్రీడారంగంలో కానీ, విద్యారంగంలో కానీ ప్రతిభ కనబరచిన యువతను ప్రోత్సహించడంలో ముందుండే సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ ప్రముఖ క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి ప్రతిభను గుర్తించి రూ. 25,000/-లు నగదు బహుమతి మరియు కుటుంబ సభ్యులందరికీ వస్త్రాలు బహుకరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రాజీ జ్యోతి మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. జ్యోతిని ఆదర్శంగా తీసుకుని విశాఖ నగరానికి చెందిన యువత క్రీడా రంగంలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి విశాఖ నగరానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నామని సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ హితవు పలికారు.

# రహదారి భద్రత ప్రతీ ఒక్కరి భాద్యత

- అవగాహన లేమి, అతి విశ్వాసం వల్లనే ప్రమాదాలు
- యువత స్వీయ నియంత్రణ కలిగి ఉండాలి
- జి.ఎస్.టి. అదనపు కమిషనర్ సాదు నరసింహ రెడ్డి




విశాఖ సిటీ : రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాద్యత అని, రహదారి ప్రమాదాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు సహకరించాలని జి.ఎస్.టి. అదనపు కమీషనర్ సాదు నరసింహ రెడ్డి అన్నారు. 31 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు గంభీరంలో ఉన్న ఆర్.టి.ఏ. డ్రైవింగ్ ట్రాక్ వద్ద డి.టి.సి. రాజారత్నంతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ అవగాహన లేమి మరియు అతి విశ్వాసం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, 80% ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వలనే జరుగుతున్నాయని, యువత స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 8,000 పైగా రహదారి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారని ఈ సంధర్భంగా తెలియజేశారు.

డి.టి.సి రాజా రత్నం మాట్లాడుతూ విశాఖ జిల్లాలో గత ఏడాది 2,000 పైగా ప్రమాదాలు జరుగగా 700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, 2,500 మంది పైగా గాయపడ్డారని, ప్రమాదాలను నివారించడానికి మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి ఈ నెల 18.01.2020 నుండి 24.01.2020 వరకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు జరుపుతున్నామని తెలియజేశారు.

అనంతరం రహదారి భద్రతకు సంబంధించిన కరపత్రాలు, బ్రౌచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ. పూర్ణ చంద్రరావు, సిరి ఆనంద్, గాజువాక, యం.వి.ఐ కె. వి ప్రకాష్ రావు, ఆర్.సి.ఎచ్. శ్రీనివాస్, యం.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని నిలదిసేది కాంగ్రెస్ ఒక్కటే

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు



విశాఖపట్నం : కేంద్రంలో మోడి-బిజెపిని నిలదిసే ధైర్యం తెగువ కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిజాయితిగా పనిచేసే రాజకీయ పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్‌కు దూరమైన ప్రజలు దగ్గరయ్యే రోజులు అతి సమిపంలోనే వున్నాయని, సామాజీక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు.

దళిత వర్గానికి చెందిన వైద్యుడు, మాజీమంత్రి సాకే శైలజానాథ్‌ని పిసిసి అద్యక్షునిగా, రెడ్డి సామాజీకం వైద్యుడు, మాజీ రాజ్యసభ ఎంపి తులసిరెడ్డి, ముస్లిం మైనారిటీకు చెందిన ఎక్స్ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీలను వర్కింగ్ అద్యక్షుడుగా నియమించి సోనియా గాంధి రాహుల్ గాంధి న్యాయం చేశారని,

అలాగే కాపు, బిసి, ఇతర ఒసిలకు వారికి రాష్ట్ర పదవులలో, నగర, జిల్లా అద్యక్ష స్థానాలలో భాద్యతలు అప్పగించి యువత, మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తే నిజమైన కార్యకర్తలు కష్టించి పనిచేయడానికి సిద్దంగా వున్నారని ఈ సందర్భంగా సంకు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

చదవండి.. చదివించండి
**విజయభాను**

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్

మధురవాడలో ఎన్టీఆర్‌కి ఘన నివాళి .. విగ్రహావిష్కరణ గావించిన ఎమ్మెల్యే గంటా, వెలగపూడి




మధురవాడః తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 24వ వర్ధంతిని పురస్కరించుకొని మధురవాడ 4, 5 వార్డుల్లో శనివారం టీడీపీ పార్టీ నాయకులూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా 5వ వార్డ్ పరిధి ప్రభుత్వ వైద్యశాల వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు అపహరించిన ప్రదేశంలో నూతనంగా మరో విగ్రహాన్ని ఉత్తర నియోజకవర్గ శాసనసభా సభ్యుడు గంటా శ్రీనివాసరావు మరియు తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆవిష్కరణ చేశారు, అనంతరం మాజీ మంత్రి గంటా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగ అభివర్ణించారు.

వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతకి ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలుపరచిన పథకాలు ఎనలేనివన్నారు, అలాగే 4వ వార్డు పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు, జిల్లా కార్యదర్శి దాసరి శ్రీను, గోలగాని సన్యాసిరావు, పోతిన ప్రసాద్, నాగేశ్వరరావు, విజయబాబు, పిళ్ళా వెంకట రావు, పిళ్ళా సన్యాసిరావు, వాండ్రసి అప్పలరాజు, తదితర నాయకులూ పాల్గొన్నారు .



# బీచ్‌రోడ్డును సుందరంగా తీర్చిదిద్దాలి

- రిపబ్లిక్ ఉత్సవాలకు పటిష్టభద్రత ఏర్పాటు చేయాలి
- ఆర్.కె.బీచ్ రోడ్డు మరమ్మతులు, విగ్రహాలను పరిశుభ్రంగా ఉంచాలి
- అధికారులతో ఏర్పాట్లపై చర్చించిన జివిఎంసి కమిషనర్ సృజన



విశాఖపట్నం: 26న విశాఖ బీచ్ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు నిర్వహించ తలపెట్టిన గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జివిఎంసి కమిషనర్ ి ఇంజనీరింగ్, పారిశుధ్య శాఖలకు చెందిన అధికారులు మరియు జోన్-2 అధికారులతో కలసి బీచ్ రోడ్డు నందు మరియు వివిధ స్థలాలను పరిశీలన చేశారు. అందులో భాగంగా ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచనలు చేస్తూ, బీచ్ రోడ్డునందు, పార్కింగ్ స్థలముల వద్ద రోడ్ల మరమ్మతులు, ముఖ్యంగా ముఖ్య అతిధులు వచ్చే రోడ్ల మీద ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సభకు హాజరైన ప్రముఖులకు మంచినీరు సరఫరా, బీచ్ రోడ్డు నందు విద్యుత్ లైట్లు అన్నియు వెలిగేటట్లు చూడవలెనని, పుట్‌పాత్‌లను రంగులతో అలంకరించవలెనని, బీచ్ రోడ్డులోగల విగ్రహాలను సుందరంగా ఉంచవలెనని ఆదేశించారు.

జివియంసి ప్రధానవైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జోన్-2 జోనల్ కమిషనర్ మరియు అసిస్టెంటు మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశిస్తూ, బీచ్‌రోడ్డు నందుగల మరుగుదొడ్లు అన్నియు పరిశుభ్రంగా ఉంచి, ఉత్సవంలో పాల్గొనే వారికి ఉచితంగా అందుబాటులో ఉంచవలెనని మరియు బీచ్‌రోడ్డు నందు, పార్కింగ్ స్థలాలలో, ఇతరత్రా కూడలిలో కూడా ఎటువంట పారిశుధ్యం అసౌకర్యం తలెత్తకుండా నిరంతరం జాగ్రత్తలు తీసుకోనవలెనని ఆదేశించియున్నారు.

క్షేత్ర స్థాయి పర్యటనలో జివియంసి పర్యవేక్షక ఇంజనీర్లు కె.వేణుగోపాలరావు, పి. శివప్రసాదరాజు, కె. శ్యాంసన్ రాజు, రెండవ జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ జోన్-2 జయరాం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-2 సి.హెచ్ వెంకటి, ఇతర జోన్-2 అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు తగ్గిన పెట్రో ధరలు

న్యూఢిల్లీ: పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా మూడు రోజుకూడా తగ్గుముఖం పట్టాయి. చమురు మార్కెటింగ్ సంస్థలు ధరల తగ్గింపుతో శనివారం మరో 15 పైసలు దిగి వచ్చింది. దీంతో ఈ మూడు రోజుల్లో దేశ రాజధానిలో పెట్రోల్ లీటరుకు 44 పైసలు, డీజిల్‌పై లీటరుకు 45 పైసల ఉపశమనం లభించింది. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నైలలో పెట్రోల్ ధరలను లీటరుకు 15 పైసలు తగ్గా, ఢిల్లీ కోల్‌కతాలో డీజిల్ ధరను 16 పైసలు తగ్గింది. ముంబై, చెన్నైలలో లీటరుకు 17 పైసలు తగ్గించడం గమనార్హం.

ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్ ప్రకారం పలు నగరాల్లో పెట్రో ధరలు ఇలా ఉన్నాయి.

ఢిల్లీ : లీటరు పెట్రోలు ధర రూ. 75.26,లీటరు డీజిల్ ధర 68.61

కోలకతా : లీటరు పెట్రోలు ధర రూ. రూ .77.85 లీటరు డీజిల్ ధర రూ .70.97

ముంబై: లీటరు పెట్రోలు రూ .80.85 లీటరు డీజిల్ ధర రూ .71.94

# బాబు ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారు

- దుర్మార్గపు ఎత్తుగడలతో దుష్ట పన్నాగాలు
- చంద్రబాబు విధానాలపై మంత్రి అవంతి ధ్వజం



కృష్ణా: గ్లోబల్స్ ప్రచారంతో అపోహలు సృష్టించి, అశలు కల్పించి చంద్రబాబు మళ్లీ రైతులను వంచిస్తున్నాడని మంత్రి అవంతీ శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర భిక్షతో గతంలో చంద్రబాబు సీఎం అయిన సంగతి మర్చిపోయాడని అవంతీ శ్రీనివాస్ దుయ్యబట్టారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేసి కొన్న భూముల ధరలు తగ్గిపోతాయని.. చంద్రబాబు అమరావతి డ్రామా మొదలుపెట్టాడని ఆయన ధ్వజమెత్తారు. విశాఖ రాజధాని వద్దనుకుంటే టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇచ్చేతీర్పును రెఫరెండంగా తీసుకోవాలని అవంతీ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అరాచకాలు, అశాంతి రాజేస్తూ.. చంద్రబాబు ఉన్మాదిలా వ్యవహరిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు డ్రామాలో భాగంగానే పవన్ కల్యాణ్ బీజేపీతో పొత్తుపెట్టుకున్నాడని అవంతీ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బీజేపీనేత సుజనా చౌదరి తెలిసీ తెలియని వ్యాఖ్యలు చేస్తున్నారని అవంతీ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్ర వల్ల చంద్రబాబుతో పాటు ప్రజలూ నష్టపోతారని అవంతీ శ్రీనివాస్ గుర్తుచేశారు. హైదరాబాద్ లాంటి పరిస్థితి రాకూడదనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నిప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తున్నారని ఆయన తెలిపారు. వైఎస్ కుటుంబం రైతుపక్షపాతి అని.. రైతులకు అన్యాయం చేసే కుటుంబం కాదని ఆయన స్పష్టం చేశారు. సీఎం జగన్ జనం మనిషిగా ఎదగటాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నాడని.. అందుకే దుర్మార్గపు ఎత్తుగడలతో దుష్ట పన్నాగాలు పన్నుతున్నాడని మంత్రి అవంతీ శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు.

# పౌరసత్వం అంటే హక్కులతోపాటు బాధ్యతలు కూడా : సీజేఐ



నాగపూర్ : పౌరసత్వం అంటే ప్రజల హక్కులకు సంబంధించినది మాత్రమే కాదని, సమాజం పట్ల ప్రజలు నిర్వహించవలసిన బాధ్యత కూడానని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే అన్నారు. రాష్ట్రసంత్ టుకడోజీ మహరాజ్ నాగపూర్ విశ్వవిద్యాలయం 107వ స్నాతకోత్సవం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. కొన్ని విద్యా సంస్థలు కేవలం వ్యాపార దృక్పథంతోనే పని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేధాశక్తిని అభివృద్ధి చేయడం, నడవడికను తీర్చిదిద్దడమే విద్య అసలు లక్ష్యమని తెలిపారు. నేడు విద్యా రంగం వేగంగా విస్తరిస్తోందని చెప్పారు. దురదృష్టవశాత్తూ కొన్ని విద్యా సంస్థలు మితిమీరి వ్యాపారాత్మకం అయిపోయాయని ఆరోపించారు. తాను విశ్వవిద్యాలయాల గురించి మాట్లాడటం లేదని వివరణ ఇచ్చారు. తాను వ్యక్తిగత అనుభవంతో చెప్తున్నట్లు తెలిపారు. న్యాయ శాస్త్రాన్ని బోధించే కొన్ని సంస్థల గురించి మాట్లాడుతున్నానన్నారు. చురుకైన పౌరునిగా ప్రతి ఒక్కరికీ బాధ్యతలు ఉన్నాయన్నారు. పౌరసత్వం అంటే కేవలం హక్కులకు సంబంధించినది కాదన్నారు. సమాజం పట్ల హక్కులతో సమానమైన బాధ్యతలు కూడా ఉంటాయన్నారు. ఏ వ్యక్తి అయినా నేడు ఉన్న పరిస్థితికి కారణం ఆ వ్యక్తి దృఢ నిశ్చయమని చెప్పారు. అయితే ఆ వ్యక్తి ఆ స్థితికి చేరుకోవడానికి దోహదపడిన అంశాలను ఇతరులు సృష్టించారన్న విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ఇతరుల సంక్షేమం పట్ల ఉదాసీనంగా, పట్టించుకోకుండా ఉండకూడదని తెలిపారు.

# బంద్‌కు ట్రస్ట్‌కు సంబంధం లేదు.. అవాస్తవాలు నమ్మొద్దు

షిరిడీ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం షిరిడీలో సాయినాథుని దర్శనాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. షిరిడీ ఆలయం మూసివేత వార్తలపై జరిగిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో స్థానిక సాయి భక్తుడు మైనంపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులను వివరించారు. దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.

భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. రేపటి బంద్‌కు ట్రస్ట్‌కు సంబంధం లేదన్నారు. బాబా బాటలో అందరూ ప్రయాణించాలని.. ఎలాంటి ఆవేశకావేశాలకు పోవొద్దని భక్తులకు సూచించారు. సాయి భౌతిక దేహంతో ఉన్నప్పటి నుంచి ఆయన జన్మస్థలంపై వివాదం నడుస్తోందన్నారు.

సాయి తల్లిదండ్రుల వివరాలు ఎవరికీ తెలియవని.. ఆ కారణంగానే సాయి సర్వమత సమ్మతుడయ్యాడన్నారు. ఏదో ఒక కారణం ఉండటంతోనే ఆయన తన వ్యక్తిగత విషయాలు ఎన్నడూ పంచుకోలేదన్నారు. సాయి ఏదైతే చెప్పారో.. కేవలం ఆ విషయాలకు మాత్రమే భక్తులు ప్రాధాన్యమివ్వాలని కోరారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com